


సూర్య — నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 20 జూలై 2025

పేజీలు 15



రాష్ట్రానికి సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడలో శనివారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించగా.. నాయ కులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు.

# అపర భగీరథుడు సీఎం చంద్రబాబు

- నల్లమాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- పాల్గొన్న రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ :

నల్లమాడలో ఇంటింటికి నిర్వ హించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి మంత్రి సవి తమ్మ మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో రూ.3857 కోట్లతో హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాల ను ఈ ప్రాంతానికి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథ ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లో ప్రజలకు సుపరి పాలన కొనసాగు తోందన్నారు. ఈ ఐదేళ్ల కూటమి పాలనలో పుట్టపర్తి

02 పేజీలో



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి పూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, బాజా భజంత్రీల నడుమ స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సత్య, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, నరసింహులు, ప్రకాష్ సమస్త భక్తజనం పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

అమూల్యమైన సేవలను అందించిన స్వచ్ఛతా కార్మికులను సన్మానించిన జిల్లా కలెక్టర్

శ్రీ సత్యసాయి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం ధర్మవరంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.

04



# అభివృద్ధికి కాదు.. అవినీతికి మేము వ్యతిరేకం



మిగతా 8లో

నగర అభివృద్ధికి మంజూరై రద్దైన 211 పనులకు బాధ్యులు ఎవరు

ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన మేయర్ మహమ్మద్ వసీం



## శాకంబరిదేవి అలంకారంలో అంబా భవాని



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణం లోని అంబాభవాని దేవాలయంలో శాఖంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ అంబాభవాని మాత, ఆషాడ మాసా శు క్రవారాన్ని పురస్కరిం చుకుని స్వకుల సాలి సమాజ మహిళా మండలి సభ్యులు అమ్మవా రిని వివిధ రకాల కూరగాయలతో అలంకర ణ చేసారు. అనంతరం మహిళలందరూ కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించా రు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునస్వకులసాలిసమాజంమహిళలు,భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తా : ఎంపీపీ పవిత్ర



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలో ఉండే సర్పం చులు ఎంపీటీసీ సభ్యుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఎంపీపీ పవిత్ర అన్నారు.. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పవిత్ర అధ్యక్షతన నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మొదటగా వ్యవసా య శాఖపై సమీక్ష సమావేశాన్ని ఏవోకృష్ణ కిషోర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్, వైద్యం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జరుగుతున్న పనులపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డివిజన్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసా నాయక్, తాసిల్దార్ శ్రీనివాసు లు, జడ్పిటిసి సభ్యురాలు హసీనా భాను, మార్కెట్ యార్డ్ చైర్మన్ హను మంత్ రెడ్డి, పంచాయతీరాజ్ పరిపాలన అధికారి బలరాం రావు, సీనియ ర్ అసిస్టెంట్ వెంకటేశులు, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, రాళ్ళ రామలక్ష్మమ్మ, పుష్పవతి, నీలావతి, ఎంపిటీసీ సభ్యులు అనిత, శివలింగ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ

అనంతపురం, మేజర్ న్యూస్ : తాడపత్రి ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వారు గత ఐదు రోజుల నుంచి రాయలసీమ క్రికెట్ టోర్నీ జరపడం జరిగింది ఈ క్రికెట్ టోనీలో దాదాపు ఒక 14 టీం లో పాల్గొనడం జరిగింది కర్నూల్ కడప నంద్యాల గుత్తి ప్రొద్దుటూరు అనంతపురం ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి రాయలసీమ వారిగా క్రికెట్ మ్యాచ్ జరగడం జరిగింది ఈరోజు తుది మ్యాచ్ అనంతపురం డి జే జాకీ టీం కైవసం చేసుకోవడం జరిగింది ప్రైజ్ మనీ 30000 రూపాయలు కప్పు గెలుచుకోవడం జరిగినది ప్రతిసారి డీజే టీం వారు ఏ కప్పు గెలుచుకుని వచ్చిన ఆ కప్పు లూయిస్ దాగురె ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కి అంకితం చేయబడుతుంది.

## అపర భగీరథుడు సీఎం చంద్రబాబు

▸▸ మొదటి పేజీ తరువాయి



నియోజక వర్గంలో 193 చెరు వులకు ,రెండు రిజర్వా యర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని మరో కోనసీమగా మారుస్తా మన్నా రు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో స్వర్ణాంధ్ర పాలన సాగుతోం దన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పుడిప్పుడే ఆంధ్రప్ర దేశ్ అభివృద్ధివైపు నడుస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని కార్మికులు కర్షకులు అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో రెడ్స్ ప్రతినిధులు భానుజా ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు అనురాగ్, మనోహర్, టీడీపీ నాయకులు రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, సామకోటి ఆదినారాయణ, అగ్రికల్చర్ ఏడి లక్ష్మానాయక్ , బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, తంబాలపల్లి ఎన్నికల ఇంచార్జ్ వల్లపు సోమశేఖర్, మండల టిడిపి కన్వీనర్ మైలే శివశంకర్, సర్పంచ్ భారతి, టిడిపి నాయకులు కేశవరెడ్డి ,గడ్డం రమణా రెడ్డి, ఎల్ఐసి నర్సింహులు, సలాం ఖాన్, బుట్టి నాగభూషణం, అబ్బాస్ ఖాన్, మంజునాథ్ రెడ్డి , గన్ రెడ్డి, శివారెడ్డి, మణి, సుధాకర్ రెడ్డి, కేశవ రెడ్డి, వెంకట రమణ, రామచంద్ర, టీడీపీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కలాపాలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నింది తులపై ప్రత్యేక దృష్టి ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీ లు సరైన ధృవపత్రాలు లేని 52 వాహనాలు 59 మద్యం బాటిళ్లు,10 నాటు సారా సీజ్ ప్రజలు నేరాల బారిన పడకుండా అవగాహన చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జగదీష్, ఆదేశా లు జారీ చేశారు. ఈనేపథ్యంలో... జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు ఈరోజు తెల్లవారుజా మున నుండి నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి– అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్, డయల్– 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగా హన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమాని తులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితులు/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు

**సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో సీజ్ చేసిన వివరాలు :**

● బుక్కరాయసముద్రం పోలీసులు చెన్నంపల్లిలో 10 లిక్కర్ బాటిళ్లు, సరైన ధ్రువ పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలు ● యల్లనూరు పోలీసులు బొప్పేపల్లిలో సరైన ధ్రువ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు ● గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు షికారీ కాలనీలో సరైన ధ్రువ పత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు ● విడపనకల్లు పోలీసులు మల్లాపురంలో 09 లిక్కర్ బాటిళ్లు ● ఉరవకొండ పోలీసులు మోపిడిలో మల్లాపురంలో 15 లిక్కర్ బాటిళ్లు ●వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తాండాలో 10 లీటర్లు నాటుసారా ● బ్రహ్మసముద్రం పోలీసులు ఆ మండల కేంద్రంలో 25 లిక్కర్ బాటిళ్లు

## తల్లి కూతురు అదృశ్యం

### వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు విచారణ.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని టీవీ టవర్ వద్ద నివాసముండే హరి నారాయణ (35).భార్య వనజ( 30)నేడు బుడ్డప్ప నగర్ లో కూతురి జ్ఞానేశ్వరి 4 సం .కి స్కూల్ కి క్యారేజీ ఇవ్వడం కోసం వచ్చి ఇంటి నుంచి వెళ్లిపోయింది. భర్త హరి నారాయణ ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అండర్ ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత

### డీడీఓ విజయలక్ష్మి





పామిడి, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత అని డీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక పంచా యతీ కార్యాలయంలో శనివారం ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిత్యావసర సరుకులు, కూరగాయల కోసం ప్రజలు జూట్ క్లాత్ సంచులను వినియోగిం చాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణకు అవసరమైన డబ్బాలను, సంచుల ను అందజేశారు. కార్యాలయ ఆవరణంలో మొక్కను నాటి నీరు పోశారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని మానుకోవాలన్నారు. అనంతరం పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థనాయుడు, ఏపీఓ ఆదినారా యణమ్మ, హెచ్ఎసీ మెంబర్ పూజారి లక్ష్మీదేవి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడుగా శ్రీనివాసులు





గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి మండలం యాదవ సంఘం అధ్యక్షుడు గా శ్రీనివాసులు యాదవ్ (108 శీనా) ను ఎంపిక చేశారు. మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలోని శ్రీకృష్ణ మందిరం ఆవరణలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం యాదవ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గుత్తి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ గా శంకర మహదేవ్, నంద్యాల శ్రీనివాసులు, తిరుపాల్, పవన్, వీరాంజినేయులు, నంద్యాల ఆదిరెడ్డి, నరసింహులు, సెక్రటరీ నంద్యాల సూర్యనారాయణ, బలరాముడు, మాదవయ్య, రాము, ట్రేజరర్ చిన్న బజయ్య, సూరే ఓబులరాజు, ఓబులప్ప. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గుత్తి మండల యాదవ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ది గాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామి వారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమా ర్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా పుష్పలంకరణ, మహా నివేదన, తదితర ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.

## సులభమైన బోధన పద్ధతిలో విద్యార్థులకు బోధించండి

### మండల విద్యాధికారి సాయి కృష్ణ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్లస్టర్ స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సులభమైన బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ సమావేశానికి కాంప్లెక్స్ పరిధిలోని 15 పాఠశాలల లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ హాజరు కావడం జరిగింది అని తెలిపారు. ఈ విద్య సంవత్సరంలో ఇది మొదటి కాంప్లెక్స్ సమావేశంఅని. తెలిపారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కవిత, కాంప్లెక్స్ సెక్రటరీ వెంకట శివారెడ్డి మరియు సిఆర్పి శివప్రసాద్ పాల్గొన్నారు.

## నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ 2047

### ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించిన వారణాసిలోని రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశానికి ఆ నలుగురు సేవా సమితి హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగమైనందుకు గర్వంగా ఉందని, ఇది 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతకు అనుగుణంగా ఉంటుందన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించడం మరియు యువతకు సాధికారత కల్పించడంపై అర్థవంతమైన చర్చలు మరియు ఆలోచనలకు ఈ సమావేశం ఒక వేదికను అందించింది. ఈ సమావేశంలో యువజన క్రీడల మంత్రిత్వ శాఖమంత్రి డాక్టర్. మనసుక్ మాండవీయ, భారత సామాజిక న్యాయం మరియు సాధికార మంత్రి వీరేంద్ర కుమార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు సేవాసమితి సభ్యులు ఫౌండర్ వి మంజుల వెంకటేష్ , చక్రపాణి, మొండ్ల కేశవ, రవీంద్ర, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ భూతాన్ని సమూలంగా తరిమి కొట్టి, పర్యావరణాన్ని కాపాడడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యతగా భావించాలని ప్రిన్సిపల్ డి ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రిన్సిపల్ డి ఆదినారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ నిషేధం ప్రారంభం కావాలని, అప్పుడే పర్యావరణాన్ని కాపాడవచ్చు అని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ తో పాటు పరిసరాలను విద్యార్థులతో కలిసి అధ్యాపకులు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించి, విద్యార్థుల చేత స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి. ఎన్ మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, ఫిజిక్స్ సాధ్యాపకులు డాక్టర్ రాజేష్, హిందీ ఉపన్యాసకులు డాక్టర్ జె. కృష్ణవేణి, రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు సిరాజ్ అలీ ఖాన్, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ రమేష్ బాబు, సుజాత, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, రామాంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట కృష్ణయ్య, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## "పరిసరాల పరిశుభ్రతో -సంపూర్ణ ఆరోగ్యం "

### డియంహెచ్ఓ. డా.ఈ.బీ.దేవి.



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, డానారాయణస్వామి ,డా విష్ణుమూర్తి ,డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర"



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్రలో భాగంగా మస్తాన్ పీట -1 అంగన్ వాడి కేంద్రం పరిధిలో టీసీడీఎస్ సూపర్ వైజర్ పద్మావతి ఆద్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమములో సచివాలయ ఏ ఎన్ ఎం. రోజి, ఆశా వర్కర్, అంగన్ వాడి వర్కర్ ఎస్ నాగమణి, ఆయాలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలి

### స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బెలుగుప్పను తీర్చిదిద్దాలి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో అధికారులు నాయకులు పాల్గొని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకట ప్రసాద్, ఈఓఆర్డి శివరంజని, ఏపీఓ మురళీకృష్ణ, పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొని ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని, బెలుగుప్పను స్వచ్ఛ గ్రామంగా, తీర్చిదిద్దాలని ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివా రం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం శనివారం గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా దానిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కింద గ్రామం, ఇళ్లు, బడి, వీధులు బాగుండాలని, అప్పుడు గ్రామం, బాగుంటుందన్నారు.

# ఏదీ గౌరవం!?

**ముఖ్య నేత వివక్షతో తల్లడిల్లుతున్న బిజెపి, జనసేన**

**వ్యతిరేక వర్గానికే అన్నింటా పెద్దపీట వేస్తున్నారంటూ ఆరోపణ**

**శింగనమలలో అధికార పార్టీకి వ్యతిరేక పవనాలు**

**పనిచేసిన వారిని గుర్తించాలి జనసేన చొప్ప చంద్రశేఖర్**



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వంలో అసంతృత్తుల సెగ రగులుతుంది. అభ్యర్థి గెలుపు కోసం పని చేసిన తమను దూరంగా పెడుతున్నారని, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత కనీస గౌరవం కూడా ఇవ్వడం జనసేన బిజెపి పార్టీకి చెందిన పలువురు నేతలు పెదవి విరుస్తున్నారు. తమ ప్రియతమ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకే జనసేన పార్టీ శ్రేణులు అంతా ఏకతాటిపైకి వచ్చి అభ్యర్థి శ్రావణి గెలుపు కోసం పని చేశామనీ జనసేన జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్ అంటున్నారు. అయితే ఇక్కడి పరిస్థితి ఏరు దాటక తెప్ప తగిలేసినట్టుగా తయారవుతుందని తమకు కనీస గౌరవం కూడా లభించడం లేదంటూ ఆయన ఆవేదన చెందుతున్నారు. తనలాగే బిజెపి జనసేనలోని మరికొందరు ఎమ్మెల్యే వ్యవహార శైలిపై అసంతృప్తిలో ఉన్నామని ఇప్పటికైనా పార్టీ పెద్దలు జోక్యం చేసుకొని తెలుగుదేశం పార్టీతో పాటు బిజెపి జనసేన పార్టీలోని ముఖ్య నాయకులను సైతం గుర్తించి కూటమి పార్టీ సింగనమలలో చీలిపోకుండా పాటుపడాలని వారు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ వినియోగానికి ప్రజలు దూరంగా ఉండాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండి ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ రవిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, సర్పంచ్ మీనుగ లలిత తెలిపారు. శనివారం పట్టణంలో స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ పంచాయతీ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కిరాణా యజమానులకు, ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, ప్రజల చేత ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంతం ప్లాస్టిక్ కాలుష్యం అన్న నినాదంతో ఈ వారం స్వచ్ఛ్– స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని సమూలంగా నిర్మూలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్, నరసింహులు, మేస్త్రీలు పెద్ద రామాంజనేయులు, లేపాక్షి, రామాంజనేయులు, మహేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి గ్రామంలో చిన్న పీర్ల పండుగ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక అయినా మొహరం వేడుకల్లో భాగంగా ఎర్రగుడి గ్రామంలో శనివారం చిన్నపీర్ల పండగ ఘనంగా నిర్వహించారు. శనివారం చిన్న పీర్ల పండుగ సందర్భంగా పీర్ల స్వామి లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారికి చక్కెర చదివింపులు, పానకాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నందేవుళ్ళు జలదికి వెళ్లడంతో మొహరం వేడుకలు ఘనంగా ముగుస్తాయని ముజావర్లు తెలిపారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశంలో రూ.9.29 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

అనంతపురం, మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో నగర మేయర్ మహమ్మద్ వసీం అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ బాలస్వామి,స్టాండింగ్ కమిటీ సభ్యులు రహంతుల్లా, నరసింహులు, వినూత్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర అభిరుద్ధికి సంభందించి రూ. 9. 29 కోట్లతో చేపట్టనున్న 39 పనులను సమావేశంలో ఆమోదించారు.కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమం ఉధృతం..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు వాణి స్కూల్, శ్రీ సంగమేశ్వర స్కూల్, కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్ లలో విద్యార్థినీ విద్యార్థుల చేత 273పోస్ట్ కార్డులు, మన దేశ హెూం మంత్రి వర్యులు అమిత్ షాకి రాయించిన ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యులు శనివారం, ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 273పోస్ట్ కార్డులను ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్ధించండి అనే నినాదంతో రిక్వెస్ట్ లెటర్ మన దేశ హెూం మంత్రి వర్యులు అమిత్ షాకి లెటర్ రూపకంగా విజ్ఞప్తులు చేస్తు వ్రాయించడం జరిగింది. ఆర్డిటి సంస్థకు ఎఫ్సిఆర్ఏ పునరుద్ధించి పేద ప్రజలను కాపాడవలసినదిగా కోరుచున్నాము, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కరట్లపల్లి అక్కమ్మ,పద్మ, లలిత ఎస్వీఎఫ్,సిబ్బంది కళ్యాణి, సిబిటి రమణ, నారాయణపురం సిబిటి ముత్యాలు, ఇప్పేరు సుబ్బరాయుడు, సిబిటి జయపురం సంజీవరాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కనేకల్లుకు చేరిన తుంగభద్ర జలాలు

### పూజ నిర్వహించి స్వాగతం పలికిన సర్పంచ్ వన్నూరమ్మ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండలంలోకి తుంగభద్ర జలాలు రావడంతో మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం సర్పంచ్ వన్నూరమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మ తల్లికి స్వాగతం పలికారు. తుంగభద్ర డ్యాం గతవారం రోజులు నీటి విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రాలో హెచ్ఎల్సీ మరమ్మతుల కారణంగా ఆంధ్ర సరిహద్దు బొమ్మనహల్ దగ్గర తుంగభద్ర జలాలను నిలిపివేశారు. బొమ్మనహళ్ నుండి ఆంధ్ర కి నీటిని శనివారం విడుదల చేయడంతో యెర్రగుంట గ్రామంలో ప్రవేశించాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ, వైసీపీ కనేకల్ మండలం కార్యదర్శి హనుమంతు కాలువ దగ్గరకు చేరుకొని గంగమ్మ తల్లికి పూజలు చేసి, జల హారతి ఇచ్చారు. ఈ సంవత్సరం నీటి వలన ఎవరికి ప్రాణాపాయం లేకుండా, రైతులు మంచి పంటలు పండించి ఎక్కువ దిగుబడి పొందాలని, అలాగే ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని, దేవుణ్ణి కోరుకున్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### మోపిడి గ్రామంలో కార్డెన్ సెర్చ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు. జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు మండలంలోని మోపిడి గ్రామంలో ఉరవకొండ పోలీసులు శనివారం ఉదయాన్నే కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత నేరస్తుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అనుమానిత ఇల్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, మారకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను వారికి వివరించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కర్ణాటక మద్యం, నాటు సారా లాంటి విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని డిఆర్ఓ మలోల తెలిపారు. అనంతపురంలోని కలెక్టరేట్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అది మొదటగా ఉద్యోగులతోని ప్రారంభం అవ్వాలని చెప్పారు. అలాగే ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను వినియోగించకూడదని చెప్పారు. ప్లాస్టిక్ తో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన భారీ ర్యాలీను ప్రారంభించి " స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

### స్వచ్ఛతా కార్మికులను సన్మానించిన జిల్లా కలెక్టర్..

"స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులు పుల్లన్న, కాటమయ్య.. లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ధర్మవరం గాంధీనగర్, రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల మున్సిపల్, బట్టర్ ఫ్లై పార్కు లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధికి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తాసిల్దార్ సురేష్ బాబు, వీఆర్వో రవి, మున్సిపల్ ఆర్ ఐ రవి, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర " ర్యాలీలో ఎమ్మెల్యే కాలవ




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విచ్చలవిడిగా ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా సమాజానికి, ముఖ్యంగా వాతావరణానికి అధిక శాతం కీడు జరుగుతోందని, కావున ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, కాగితం లేదా ఇతరత్ర వస్తువులతో తయారు చేసిన సంచులను వాడి, ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పట్టణంలో "స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర" లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి వినాయకసర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా వాడిపడేస్తున్న ప్లాస్టిక్ ఏళ్ల తరబడి మట్టిలో మిళితం కాకుండా నేలను విషతుల్యంగా మారుస్తోందన్నారు. పట్టణంలో మూడురోజులకోమారు తాగునీటిని విడుదల చేయటానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, టీడీపీ నాయకులు పసుపులేటి రాజు, నల్లపూల వెంకటేశులు, సిమెంట్ శీన, పురుషోత్తం, బండి భారతి, సంపత్ కుమారి, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర

**ప్లాస్టిక్ వాడకంతో చాలా అనర్థాలు**

**ప్లాస్టిక్ వాడకం ప్రకృతి కి చేటు**

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా**




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నెలలోని ప్రతి మూడో శనివారం ఆంధ్రప్రదేశ్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 2021, 2022 బ్యాచ్ వైద్య విద్యార్థులకు బీట్ ప్లాస్టిక్ అనే థీమ్ పై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను ప్రిన్సిపాల్ సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ మన దిన చర్యలో భాగంగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణం కలుషితమై ప్రకృతి కి, జీవాలకు చాలా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రతి వైద్య విద్యార్థి పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించడం, మన తోటి వారికి కూడా తెలియజెప్పడం భాధ్యత అని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వైద్య విద్యార్థులు అభినవ్, అమృత, రుకియా అంజుమ్, భువనేష్, హర్ష శ్రీ విష్ణు, శశాంక్, యామిని ప్రియ, ముక్త శ్రీ, శ్రీ సాయి, గాయత్రి, సాహితి, సాయి శ్రీ లాస్య లకు ప్రశంస పత్రాన్ని మెడల్స్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ షారన్ సోనియా అందించి అభినందించారు. చివరగా ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా అందరితో ప్లాస్టిక్ ను నిషేధిస్తామని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సాధనకే శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ శంకర్, సాస నోడల్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ శివ శంకర్ నాయక్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, నరసింహ నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య డాక్టర్ సరళ, ఆచార్య డాక్టర్ శాంతిరెడ్డి, ఆచార్య డాక్టర్ దుర్గ, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ భవాని, డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ నీరజ, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ సరోజ, డాక్టర్ హైమావతి, డాక్టర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి బీజం వేస్తున్న పరిగి వేణుగోపాలరావు...**

**ప్రజాకర్షణ కార్యక్రమాలతో బీజేపీని తారాస్థాయికి చేర్చుతున్న వైనం...**

# జిల్లాలో వికసిస్తున్న కమలం..



**పరిగి మేజర్ న్యూస్:** దేశ రాజకీయాల్లో బిజెపి నేడు తనదైన ముద్ర వేయడమే కాకుండా ప్రజల మన్నలను పొందుతూ పార్టీ విశిష్టతను రోజురోజుకు పెంచుకుంటూ మరింత బలోపేతమే కలవడం లక్ష్యంగా ముందుకు వెళుతోందన్న విషయంలో అనుమానం లేదు. అయితే సత్యసాయి జిల్లా పరిగి మండలంలో మాత్రం బిజెపికి కొత్త రక్తం పార్టీలోకి రావడంతో పార్టీ బలోపేతం అంచలంచలుగా ఎదగడమే కాకుండా ఇటు గ్రామీణ ప్రాంతంలో పార్టీ బలోపేతం కావడం కీలకంగా మారింది. ఇందుకు పరిగి మండలంలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి పరిగి వేణుగోపాలరావు. దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పరిగి వేణుగోపాలరావు. ఈయన సేవా కార్యక్రమాలను 2018 సంవత్సరం నుండి పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు భోజన సదుపాయం కానీ తన కుమార్తె వర్ధంతి సందర్భంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ, కరోనా సమయంలో ఆయన అందించిన సేవా కార్యక్రమాలను గుర్తించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల మోహన్ శేఖర్ ఆయనను రాజకీయ రంగంలోకి తీసుకు వచ్చి బిజెపిలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతగానో ఆయనపై ప్రభావితం చేశాయి.

### మండల వ్యాప్తంగా బిజెపి ముద్ర..

గతం నుండి నియోజకవర్గమే కాకుండా టిడిపికి కంచుకోటగా ఉన్న పరిగి మండలంలో తనదైన ఆలోచనతో బిజెపి తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన పార్టీలోకి వచ్చిన మొదట్లోనే తనకంటూ గుర్తింపు తీసుకురావడంలో పనిచేసిన ముఖ్యమైన అనుచరులు సుమారు 200 మందిని జిల్లా అధ్యక్షుడు గోరంట్ల మోహన్ శేఖర్ ఆధ్వర్యంలో పార్టీలోకి తీసుకున్నారు. జంగాలపల్లి ప్రైమరీ పాఠశాల ప్రాంగణంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయంతో 200 పైగా మొక్కలను నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదులో తనదైన ముద్రతో జిల్లాలోనే 8 వేల పైగా సభ్యత్వాలను నిర్వహించి రాష్ట్రస్థాయి నాయకుల దృష్టి తన వైపు మళ్లించేలా చేశారు. వాల్మీకి నరసింహమూర్తిని బిజెపి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వచ్ఛభారత్ కార్మికులకు నూతన వస్త్రాలు అందించి వారిని ఘనంగా సన్మానించారు.



### బిజెపి బలోపేతం చేయడమే లక్ష్యం.. పరిగి వేణుగోపాలరావు

ఇక తన లక్ష్యం గ్రామీణ ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా మండల వ్యాప్తంగా బిజెపి నాయకులను కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వం బలపరచడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ తనదైన ముద్రతో ప్రజల్లోకి వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రజల పక్షాన నిలబడేందుకు తనదైన కృషి చేస్తానన్నారు2029 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి మరింత బలోపేతమై మరిన్ని స్థానాలలో విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం ఎప్పుడు లేని విధంగా మండలంలో జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. హిందూపురం ప్రాంతంలో విలేకరులకు సరైన ప్రెస్ క్లబ్ లేకపోవడం గుర్తించిన ఆయన మొదటి దాతగా 50,000 ప్రెస్ క్లబ్ పునర్ నిర్మాణానికి అందించి వారి మన్నలను పొందాడు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయనను ప్రత్యేకంగా అభినందించడం తనకెంతో ఉద్వేగానికి గురి చేసిందని ఆయన అన్నారు.

ఎప్పటికప్పుడు మండలంలో ఉన్న ప్రజా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం అవసరమైతే బిజెపి అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపారు. పరిగి యువకులను క్రీడల వైపు నడిపించాలని ఉద్దేశంతో వేసవి సెలవులలో నరేంద్ర మోడీ క్రికెట్ టోర్నమెంట్ పేరుతో టోర్నీ విన్నర్స్ కు 15000 రనర్స్ కు 10000 ప్రోత్సాహక బహుమతులు అందించి యువకులను క్రీడలలో బాగం చేశారు.

# పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం అని పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ అధికారి శివయ్య, పర్యావరణ కార్యదర్శులు మోహన్ కుమార్, భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో వారపు సంతలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి వివరిస్తూ వ్యాపారస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కెట్ లో ప్రతి ఒక్కరికి ప్లాస్టిక్ వాడకం పట్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. మార్కెట్ కు వినియోగదారులు వచ్చేటప్పుడు గుడ్డతో



తయారుచేసిన బ్యాగ్ లను తెచ్చుకోవాలని సూచించారు. పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా భవిష్యత్తులో ప్లాస్టిక్ అమ్మకాల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అమ్మకం దారులకు జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రతి ఒక్కరి బాధ్యత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలోని నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున అనంతరం ర్యాలీ నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నుండి, గాంధీ సర్కిల్ మీదగా మెయిన్ బజార్ వరకు వెళ్లి మానవ హారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బిందులు లాంటివి వాడకం వలన ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని, అందుకు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ బ్యాగులు, స్టీలు, రాగి, మట్టి కుండలు లాంటివి వాడడం వలన ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, వెంకటేష్ రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, టీఎంసీ గంగులయ్య, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది సీఓలు ఆర్పీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీలోని నాలుగో డివిజన్లో ఒప్పంద కార్మికురాలుగా పనిచేస్తున్న సునంద (45) ఆకస్మికంగా మృతి చెందారు. మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మృతదేహంకు పూలమాల వేసి నివాళులర్పించి విచారం వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో బాగా విధులు నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబంలో ఒకరికి ఆమె ఇప్పటికే చేస్తున్న ఉద్యోగం ఇస్తామని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు సుమో శీన శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్ లు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు ఆంజనేయులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: బిజెపిఅనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు ఆంజనేయులు ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జి కి, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రాజకీయ గురువులు రాష్ట్ర లీగల్ సెల్ ల్ కన్వీనర్ అడ్వకేట్ పీవీ ప్రతాపరెడ్డి, కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకాల రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటగా ఆయన 2013సం, లో బిజెపితో ప్రయాణం మొదలైంది. అప్పటినుంచి తాడిపత్రి మజ్దూర్ మోర్చా పట్టణ అధ్యక్షులు, 2015సం,లో ఎస్సీ మూర్తి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు, 2017సం, లో తాడిపత్రి పట్టణ అధ్యక్షుడిగా దాదాపు 7 సంవత్సరాలు పార్టీలో సేవలందించారు.

## ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలపై అవగాహన ర్యాలీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వ్యర్థలతో నిండిపోయి ఉందని దానితో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని స యస్వీ డిగ్రీ ,పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.ప్రసాద్ తెలిపారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే అనర్ధాలను నిర్మూలించేందుకు అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి, జంతువులకు, వ్యవసా యానికి ఎటువంటి ముప్పు వాటిల్లుతుందో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్,ఎన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి జి.ఆనంద్ బాబు,వాలంటీర్లు గౌతమి, తరుణి, కృతిక, మల్లేశ్వరి, ఫర్హాత్, నవిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పస్తైనా ఉంటాం.. ప్లాస్టిక్ వాడం..

### – జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ



అనంతపురం, మేజర్ న్యూస్ : పస్తైనా ఉంటాము కానీ ప్లాస్టిక్ ను వాడమని జిల్లా గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పాఠకుల చేత జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ శనివారం ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛంధ స్వచ్ఛ గ్రంథాలయంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరి యన్ కమ్మన్న, సహ గ్రంథాలయ అధికారి గోవిందు సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో స్వచ్ఛ ఆంధ్ర ...స్వర్ణాంధ్ర



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రం లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలందరికీ అవగాహన కల్పించుటకు స్కూలు విద్యార్థుల చే శనివారం ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అందరికీ ప్లాస్టిక్ నుంచి జరిగే నష్టాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహ మూర్తి, మండల విద్యాధికారులు నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు , పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కొడిగెనహళ్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

### – పంచాయతీ కార్యదర్శి అరుణ



పరిగి మేజర్ న్యూస్:మండలంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన కోడిగెనహళ్లిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛత కోసం అంకితం కావాలని మేజర్ పంచాయతీ కార్యదర్శి అరుణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం మూడో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు విద్యార్థులు ర్యాలీగా వెళ్లి సేవామందిర్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడివన్న రంగనాథ్ శ్రీనివాసులు శ్రీరాములు జూలరెడ్డి రామలింగప్ప బీసీ హాస్టల్ వార్డెన్ చిన్నయ్య నరసింహులు బాలచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అనంతపురం జిల్లా నూతన కమిటీ నియామకం

### – జాబితా విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బిజెపి అనంతపురం జిల్లా నూతన కమిటీ జాబితాను ఆ పార్టీ జిల్లా అధ్య క్షులు కొనకొండ్ల రాజేష్ శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పదాధికారులను నియమించామని.. నూతన కమిటీ సభ్యులు మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. ఈ కమిటీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి , శ్రీదేవి, ఆంజనేయులు , జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, ఆదినారాయణ,మారుతి గోవింద్ ప్రసాద్, దేవరాజ్ కార్యదర్శులుగా నాగేంద్రబాబు కవితా శర్మ ,మల్లేశ్వరి ,చైతన్య కిషోర్, నారాయణరెడ్డి, అరుణమ్మ జిల్లా కోశాధికారిగా అయ్యన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ భీమ శేఖర్ లను నియమించినట్లు రాజేష్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులు జిల్లాలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ.... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

## రాష్ట్ర హైకోర్టు జడ్జిని కలిసిన ఉమ్మడి జిల్లాల ఎస్పీలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం జిల్లాకు విచ్చేసిన



గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జి జి.రామ కృష్ణ ప్రసా దని స్థానిక పోలీసు కాన్ఫ రెన్స్ హాలులో ఉమ్మడి అనంత పురం జిల్లా ఎస్పీలు జగదీష్ , రత్న మర్యాద పూర్వకంగా కలిశారు.

## ప్రజల్లో అవగాహనతోనే ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించవచ్చు

### – స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో పి. దివాకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పర్యావరణానికి రోజురోజుకు పెను ప్రమాదంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు అవగా హనతోనే నియంత్రించవచ్చునని ఎంపీడీవో దివాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర– స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన గ్రామసభను శనివారం అనంతపురం రూరల్ గ్రామపంచాయతీలో అధికారులు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అన ర్థాలు, పర్యావరణానికి వాటిల్లే ప్రమాదంపై ఎంపీడీవో పి. దివాకర్ గ్రామ ప్రజలకు, షాపులు, హెటల్స్ యజమానులకు, పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించని డి గ్రేడబుల్ కవర్లను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ, ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న పలు షాపులు , హెటల్స్ యజమానులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయ్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రామపంచాయతీ కార్యదర్శి కే శ్రీధర్ రావు , సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ప్రజలు తీర్చిదిద్దాలి

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** :ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రజల యొక్క సహకారం ఎంతో అవసరమని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగాప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా, ధర్మవరం మండ లంలోని పోతుకుంట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ప్లాస్టిక్ వాడకాన్ని మానిద్దాం ఒకే ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌కి గుడ్‌బై చెప్పిద్దాం" అని పిలుపునిచ్చారు.ఈ అంశం ప్రకారం ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచేలా గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి అని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవవైవిధ్యంపై కలిగే దుష్ఫలితాలను వివరించడం జరిగిందన్నారు. అదే సమయంలో గ్రామ స్థాయిలో పరిశుభ్రతే ఒక సంఘటిత రాష్ట్ర అభివృద్ధికి పునాది అవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్లాస్టిక్ రహిత సమాజంకోసం అందరి సహకారం అవసరం

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : ప్లాస్టిక్ రహిత సమాజంగా ఏర్పడాలి అంటే అందరి సహకారం ఎంతో అవసరము అని ప్రభుత్వాసుపత్రి సూపరెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యులు సిబ్బంది చేత సూపరెంట్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగం యొక్క నష్టాలు ఉండరాదని, ప్రజల్లోకి అవగాహన కల్పించుట వైద్యులు, సిబ్బంది బాధ్యత ఉంది అని వారు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను కూడా వారు వివరించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్యం పై కలిగే దుష్ఫలితాలను కూడా వివరించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని వారు తెలిపారు. మానవాళి మనుగడకు ప్లాస్టిక్ నిర్మూలించడంలో ఎంతో కృషి అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, వైద్యులతో పాటు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉదయ భాస్కర్, సిస్టర్లు, హెడ్ నర్సులు, పాల్గొన్నారు.

# రామగిరి ఇప్పుడు ప్రశాంతంగా ఉంది..దాన్ని చెడగొట్ట వద్దు..

**మీ నాయకుడి మాటలు విని కేసుల్లోకి ఇరుక్కోవద్దు..**
**వైసీపీ నాయకులకు రామగిరి టీడీపీ నాయకుల సూచన...**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో గత ఐదేళ్ల పాటు కక్షలు కార్పన్యాలు రేపారని.. ఇప్పుడు కాస్త ప్రశాంతంగా ఉందని మండల టీడీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పినట్లు విని వైసీపీ నాయకులు కేసుల్లో ఇరుక్కోవద్దని వారికి సూచించారు. మండల టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. కనీసం సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెట్టినా.. కేసులు పెట్టించి అరెస్టులు చేయించారన్నారు. టీడీపీ సానుభూతిపరులకు పథకాలు కూడా దక్కకుండా చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు జరుగుతున్నాయంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మారణాయుధాలు వాహనంలో ఉంచుకొని గొడవలు చేసింది మీరు కాదా అంటూ నిలదీశారు. మా ఎమ్మెల్యే పరిటాల సునీత.. గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని మొదటి నుంచి సూచిస్తున్నారన్నారు. మేము ఎప్పుడైనా ఆవేశానికి లోనైనా ఆమె మందలిస్తుంటారన్నారు. అక్రమ కేసులు పెట్టించి.. దాడులు చేయాలనుకుంటే గ్రామాల్లో మీరు ఇంత ప్రశాంతంగా ఉండలేరని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, శ్రీరామ్ నాయక్, టిడిపి ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు, గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్, పూజారి అక్కులప్ప, వై సురేష్ , పేపర్ శ్రీనివాసులు, శేఖర్, కంచుకుంట దుర్గప్ప, గంగిరెడ్డి, హనుమ అక్కులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనతోనే మానవ మనుగడ సాధ్యం

**-ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు**
**-జిల్లా పంచాయతీ అధికారిని సమత**



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారిని సమత పిలుపునిచ్చారు. శనివారం గోరంట్ల పట్టణంలో ఎంపీడీఓ నరేంద్ర కుమార్, తహసీల్దార్ మారుతిల ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపిఒ సమత మరియు విద్యాధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్, సర్పంచ్ సరోజా నాగేనాయక్, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, గిరిధర్ గౌడ్, డైరెక్టర్ నబీరసూల్, మాజీ జడ్పీటీసీ చంద్రమూరి గోపాల్ రెడ్డి, చాకల రామచంద్ర, వేణు, జయరామ్, కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్, షేక్ అబ్బుతుల్లా, నాగరాజు, చలపతి, గంగం పల్లి సుబహన్, రోహిత్ తో పాటు పంచాయతీ కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు అంటూ నినాదాలు బస్టాండ్ సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తాననని విద్యార్థులు, ప్రజలతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిపిఒ సమత మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పై అధికారులు, స్వచ్చంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన – క్లాత్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్మిక సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు.

## ఆర్డీటీ రూరల్ క్రికెట్‌లో మాల్యవంతం విద్యార్థుల మెరుపు!



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఆర్డీటీ రూరల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మాల్యవంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లలో మాల్యవంతం పాఠశాల బాలికల, బాలుర జట్లు రన్నరప్‌గా నిలిచాయి.ఈ సంద ర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ చెన్న కృష్ణారెడ్డి, పీడీ నాగరాజు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు అభినందనలతో ముంచెత్తారు. ముఖ్యంగా, 10వ తరగతి విద్యార్థి భరత్ కుమార్ ఈ టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు.ప్రధానోపాధ్యాయుడు చెన్నకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ అలవడుతుందని, శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడలు విద్యలో ఒక ముఖ్యమైన భాగమని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.

## ఆర్డిటిని కాపాడుకోవడానికి పోస్ట్ కార్డ్స్ ఉద్యమం..



**రామగిరి మేజర్ న్యూస్:** ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, విద్యా, ఆరోగ్య ఉపాధి తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంతో సహాయపడేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పేర్కొన్నారు. శనివారం రామగిరి మండలంలోని కుంటిమద్ది పంచాయతీ నందు ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని జెడ్పి పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ద్వారా తమ వినతులను పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి ఆర్డిటి సహాయం అందించడంలో ఆర్డిటి పాత్ర ఎంతో కీలకమని పాఠశాలలలో కూడా స్వయరక్షణలో భాగంగా కరాటే, యోగా వంటి మొదటి అంశాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చారని తెలిపారు. కరోనా సమయంలో మాస్కులు, శానిటైజర్లు ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించారని వారు తెలిపారు. కావున కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సేవలను గుర్తించి రెన్యువల్ చేయాలని పోస్ట్ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మరియు పాపిరెడ్డిపల్లి సీన, పాపిరెడ్డిపల్లి ప్రసాద్, ఆంజనేయులు కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు



చెన్నేకొత్తపల్లి : మేజర్ న్యూస్ చెన్నేకొత్తపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర, శివకుమార్ మండల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలించి ఆరోగ్యం కాపాడుకుందాం



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ ను నిర్మూలించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఈఓపీఆర్డి గోవిందప్ప పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు ప్రజలకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మ, సచివాలయ, వైద్య, అంగన్వాడి, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం అభివృద్ధి ఎమ్మెల్యే బాలకృష్ణతోనే సాధ్యం

**టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షుడు యుగంధర్ (చింటూ)**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం అభివృద్ధి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తోనే సాధ్యమవుతుందని టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షుడు యుగంధర్ (చింటూ) శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత వేణు రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరాధారమన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నారని అభివృద్ధి సంక్షేమం రెండు కన్నులుగా భావించే ఎమ్మెల్యే బాలకృష్ణ పై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.హితవు పలికారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

## – ఎంపీడీవో రఘునాథ్ గుప్త



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రఘునాథ గుప్తా తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తో కలిసి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి. బస్టాండు యందు జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. ఎంపీడీవో రఘునాథగుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అవగాహన కల్పించారు. కొన్ని వీధుల్లో ఉన్న సమస్యలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. సర్పంచ్ పంచ రత్నమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు వాదలపల్లి షఫీ, యు.వో.ఆర్డి శకుంతల భాయి, ఆర్డబ్ల్యూఎస్ విశ్వ, సచివాలయ సిబ్బంది. పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓడిసిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడం పై జడ్పీహెచ్ ఎస్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాలపైన గ్రామ ప్రజలకు, వివరించడం జరిగింది. అనంతరం హై స్కూల్ నుం చి బస్టాండ్ ప్రాంతం వరకు విద్యార్థులు, గ్రామ ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో అంజనప్ప, ఎంఈఓ సురేష్ బాబు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఆర్డబ్ల్యూఎస్ ఎం సి ఓ రమణ నాయక్, పంచాయతీ కార్యదర్శి శంకర్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి : ఎస్సై



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకుని నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యలో మార్పులు స్వాగతిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ విజ్ఞాన్ సి బి సి ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఇన్వ్ స్టిచర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నాయకులుగా ఎన్నిక కాబడిన విద్యార్థులకు బ్యాడ్జీలు, సాషెస్ అతిథుల చేత ధరింపచేశారు. కరస్పాండెంట్ మస్తాన్వలి మాట్లాడుతూ తమ విద్యార్థులకు క్రమశిక్షణ నాణ్యమైన విద్యుత్ తో పాటు వారు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫిలిప్ థామస్, వైస్ ప్రిన్సిపాల్ ఫరియాజ్ బేగం, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధమని జిల్లా ఉద్యానవన అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని రైతు సేవా కేంద్రంలో ఉద్యాన శాఖ అధికారులకు, మైక్రో ఇరిగేషన్ అధికారులకు, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్లు, ఆఫీసు సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది ప్రజలు రైతులకు వజ్రాయుధమని, దీనిని ఎవరు తక్కువగా అంచనా వేయకూడదని సూచించారు. జిల్లాలోని రైతులు మన శాఖల అధికారుల వద్దకు సమాచారం కోసం వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న సమాచారాన్ని వారికి సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారాన్ని ఏ విధంగా ఇవ్వాలి, దాని యొక్క కాలవ్యవధి, సమాచారం అడిగిన వారికి ఎన్ని రోజుల లోపు సమాచారం ఇవ్వాలి అనే విషయాలపై విపులంగా తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, డివిజనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పౌర సమాచార అధికారి, జిల్లా అప్పిలేట్ అధికారి, రాష్ట్ర అప్పిలేట్ అధికారి వరకు ప్రతి ఆఫీస్ వద్ద రోటోకాల్ ప్రకారం వారి యొక్క ఉద్యోగ సమయము, మొబైల్ నంబర్స్ పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, పుట్టపర్తి మండల ఉద్యానవన అధికారి నవీన్ కుమార్ పాల్గొన్నారు.



# ఎంజీఎం మైదానంలో ముగిసిన క్రికెట్ టోర్నీ

హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఎంజీఎం క్రీడ మైదానంలో ఆర్డిటి కోచ్ డి సల్మాన్ ఆర్గనైజర్ గా నిర్వహించిన క్రికెట్ పోటీలు ఈ నెల 14 నుండి 19 వరకు జరిగాయి, క్రికెట్ పోటీలలో బాలురు 18 బాలికలు 8 మిక్స్ జెండర్ 6 టీంలు పాల్గొన్నాయి. వీరిలో ఫైనల్స్ కు డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయ, లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ చేరగా ఫైనల్ మ్యాచ్లో చిన్మయ విద్యాలయ గెలుపొందింది.బాలికల క్రికెట్ మ్యాచ్ లో వాసవి విన్నర్స్, ఎల్ ఆర్ జి పాఠశాల ఫైనల్ కు చేరగా వాసవి విన్నర్స్ గెలుపొందింది. మిక్స్ జెండర్ లో మనస్వి, ఎల్ ఆర్ జి పాఠశాలలు ఫైనల్ కు రాగా మనస్వి పాఠశాల గెలుపొందింది. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని ఇస్తాయని ఆటలలో గెలుపోటములు సహజమని ఆర్గనైజర్ డి.సల్మాన్ అన్నారు. బెస్ట్ బ్యాట్స్మెన్ గా తేజేశ్వర్, బెస్ట్ బౌలర్ గా సతనిక్ వెల్ ఎంపికయ్యారు, క్రికెట్ నేర్చుకోవాలన్న వారు ఎంజీఎం క్రీడా



మైదానంలో ఉచితంగా నేర్పిస్తామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంప్రదించవలసిన నెంబర్ 8328182794 కు కాల్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ఉపాధ్యాయుడు అమర్నాథ్, చిన్మయ విద్యాలయ ప్రిన్సిపల్ సరళ, మహేష్ బాబు, చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ క్రీడాకారుడు రఘు, సపోర్ట్ యూత్ లీడర్స్ మహిత, యహ్యా, పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛ దివస్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివాస్ లో భాగంగా శనివారం మండల కేంద్రంలో విద్యార్థులు అధికారులు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా గ్రామ ప్రజల కు పారిశుద్ధ్యం పట్ల పైన, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడం జరిగింది. స్వచ్ఛ్ ఆంధ్ర..స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తర్వాత గ్రామంలో ప్లాస్టిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతమైన పాత పంచాయతీ కార్యాలయం దగ్గర ప్లాస్టిక్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పైన షాపు యజమానులకు నోటీసులు జారీ చేసి, జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల ,బాలికలు పోలీస్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మైదుగోలంలో కార్డెన్ సెర్చ్



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని మైదుగోలం గ్రామంలో శనివారం ఉదయం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్సై ఎస్సై నరేంద్ర నేతృత్వంలో సీఐ జనార్ధన్ పర్యవేక్షణలో అనుమానితుల ఇళ్లలో విస్తృతంగా తనిఖీలు చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలను హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# "స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్"కార్యక్రమం




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలోనీ సర్కిల్ పోలీసు స్టేషన్ల పరిసరాలలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో , సి.ఐ లు, ఎస్సైలు సిబ్బంది పాల్గొని ఆయా పోలీసు స్టేషన్లు, పరిసరాలను శుభ్రం చేశారు. చీపుర్లు చేత పట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి అక్కడి నుండీ తరలించారు. పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. పోలీసు స్టేషన్ల ఆవరణ, పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోశారు. పాఠశాల విద్యార్థులతో పోలీసు అధికారులు రెవిన్యూ అధికారులతో కలిసి ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## – మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాల కృష్ణ ఆదేశాల మేరకు శనివారం చిలమత్తూరు మండలంలోని పలగలపల్లి పంచాయతీ నేసే వాండ్లపల్లి గ్రామంలో మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు .ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు రాము, హరికృష్ణ, భూషణ, నారాయణప్ప, భాస్కర్ రెడ్డి, కిష్టప్ప, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సురేందర్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలకు కేటాయించిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అమలు చేయాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎస్టీలకు కేటాయించిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి రాంప్రసాద్ నాయక్ ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో బెస్ట్ అవైలబుల్ పథకాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ పథకం అమలుకు నోచుకోలేదు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద గిరిజన విద్యార్థులకు న్యాయం జరిగింది. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా ఎస్టీలకు కేటాయించిన 25 హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ విని యోగం లో క్రమమేనా తగ్గించి ముమ్ముందుకు పూర్తిగా ప్లాస్టిక్ని నిషేధించాలని కార్యదర్శి నరేష్ కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వీధి వీధిన కలియ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. టీ స్టాళ్లు, దుకాణాల వద్ద ఉన్న ప్రజలను, నిర్వాహకులను ప్లాస్టిక్ వినియోగంపై కలిగే నష్టాలను సమగ్రంగా వివరించారు. ప్లాస్టిక్ భూమిలో కరిగి పోవాలంటే కొన్ని వందల సంవత్సరాలు అయి నా అసాధ్యమని, రోజువారి వినియోగం లో భాగంగా మనం ప్లాస్టిక్ ని వాడుతూ లేనిపోని అనారోగ్యాల బారిన పడుతున్నామని, ఈ ప్లాస్టిక్ మనిషి ఆయుష్షును సైతం క్యాన్సర్ రూపంలో కాటు వేస్తుందని, దుకాణాలకు వెళ్లే టప్పుడు సంచులను ఉపయోగించి రాబోవు తరాలకు మంచి వాతావరణం నిర్మిద్దామని పిలుపు నిచ్చారు.

# అభివృద్ధికి కాదు.. అవినీతికి మేము వ్యతిరేకం

## - నగర అభివృద్ధికి మంజూరై రద్దైన 211 పనులకు బాధ్యులు ఎవరు?
## - ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగర అభివృద్ధికి కాదు అవినీతి,అక్రమాలకు మేము వ్యతిరేకమని నగర మేయర్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. తన క్యాంపుకార్యాలయంలో శనివారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ యేడాది పాలనలో చెప్పుకోవడానికి చేసింది ఏమి లేక పదే పదే అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభివృద్ధికి మేయర్ అడ్డుపడుతున్నారంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పాలకవర్గం నగర అభివృద్ధికి కోసం రూ.59 కోట్లతో 450 పనులకు ఆమోదం తెలిపిందని,మీరు నగరంలో భూమి పూజలు చేస్తున్న పనులు కూడా మేము ఆమోదం తెలిపినవేనని గుర్తించాలన్నారు.నగర పాలక సంస్థలో 50 మంది సభ్యులు ఉంటారని మీరు ఎక్స్ అఫిషియో సభ్యులు మాత్రమేనన్నారు.అదే విధంగా రూ.19.06 కోట్లతో 211 పనులకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ కూడా అయిన పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశారని వీటికి బాద్యులు ఎవరని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. నగర ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న ప్రతి రూపాయి వృధా కాకుండా బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలన్నదే మా పాలకవర్గం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.నగర అభివృద్ధితోపాటు డివిజన్ ల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటామని మీ పార్టీలో చేరిన 3 కార్పొరేటర్లను అడిగినా చెపుతారన్నారు.నేటి స్టాండింగ్ కమిటీ సమావేశంలో సైతం నగర అభిరుద్దికి సంభందించి రూ.9.29 కోట్లతో చేపట్టనున్న 39 పనులతోపాటు నగరంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం 3 చోట్ల నగర పాలక సంస్థ స్థలాలను విద్యుత్ శాఖకు కేటాయించేందుకు సమావేశంలో ఆమోదించామన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు మాని అభిరుద్దిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభిరుద్ది కోసం నగర పాలక సంస్థ సాధారణ నిధులు కాకుండా ఒక్క రూపాయి రాష్ట్ర నిధులు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డంపింగ్ యార్డ్‌ను నారాయణ పురం పంచాయతీకి మార్చాలని చూశారని,ఎన్నికల కోడ్ మూలంగా అప్పట్లో ఆ పక్రియ ఆగిపోయిందన్నారు.అయితే ప్రస్తుతం అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతుంటే స్థానికులు వ్యతిరేకిస్తుంటే వారితో ఎమ్మెల్యే మాట్లాడాల్సింది పోయి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అడ్డుకుంటున్నారని టీడీపీ నేతలు మాట్లాడటం సమంజసం కాదన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ,శ్రీనివాసులు, కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : సిడిపిఓ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు అని ఐసిడిఎస్ పుట్టపర్తి సిడిపిఓ జయంతి తెలిపారు .పుట్టపర్తి మండల పరిధిలోని పేడపల్లి అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు విద్యార్థి తల్లిదండ్రులు సిబ్బందితో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూకాలుష్యాన్ని తగ్గించి, రాబోయే మానవ సమాజాన్ని కాలుష్య రహితంగా సమాజం గా తయారు చేయాలని, వేడి పదార్థాలను ప్లాస్టిక్ వాటిలో తింటే కాన్సర్ వస్తుందని, మంచి నీళ్లు ప్లాస్టిక్ వాటి లో కాకుండా స్టీల్ కానీ, మట్టి కుండల్లో గానీ వాడాలని, ఆహార పదార్థాలను అల్యూమినియం పాత్రలలో చేయకూడదని అందులో వున్న నికిల్ అనే రసాయనం కరిగి ఆహారం విషతుల్యం అవుతుందని దీర్ఘకాలంలో కాన్సర్ లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడకం, ఇంట్లో వున్న వ్యర్థ పదార్థాలను వెంటనే బయట పడేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు రేణుక, అనిత ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బీహార్ వాసికి అరుదైన ఆపరేషన్



పామిడి, మేజర్ న్యూస్ : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బీహార్కు చెందిన కూలీ గజోసదాకు చేసిన అరుదైన ఆపరేషన్ విజయవంతమైనట్లు సీహెసి వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని పీ కొతపల్లిలో ఓ కంపెనీలో బీహార్ ప్రాంతానికి ఎందిన గజోసదా కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నా దన్నారు. అతను ఇటీవల ఇంగ్యూఇనల్ హెర్నియా సమ స్యకు గురై బాధపడుతున్నాడన్నారు. పలు ఆసుపత్రులలో వైద్య సేవలందుకున్న ఎలాంటి ఫలితం దక్కలేదన్నారు. దీంతో వైద్య సేవలకు సీహెసి కి వచ్చారన్నారు. అతన్ని పరీక్షించిన వైద్యులు డాక్టర్ కమలాధర్ శస్త్ర చికిత్స అవసరమని సూచించి ధైర్యం చెప్పారు. బీహార్ వాసి అంగీకరించడంతో ఆరోగ్య రక్షణ ద్వారా వైద్య నిపు ణులు కమలాధర్, ఎల్లప్ప సమన్వయంతో గురువారం చేపట్టిన శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు ఆయన తెలిపారు. బీహార్ వాసికి శస్త్ర చికిత్స విజయవంతంపై ఆ కంపెనీ ప్రతినిధులు, కూలీలు వైద్యులు, నర్సులకు, ఆపరేషన్ సిబ్బందికి కృతజ్ఞ తలు తెలియజేశారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

## కుమ్మరవాండ్లపల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్

### - సింగిల్ యూత్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి
### - డిఎల్‌డిఓ వెంకటరత్నం

కదిరి రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు శని వారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ నందు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎల్ డి వో వెంకటరత్నం, ఎంపీడీవో పొలప్ప హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని సూచిం చారు. సందర్భంగా మానవహారం ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ కాలుష్య నివారణ కట్టుబడి ఉంటామని పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజల చే ప్రతిజ్ఞ చేయించారు. ఆపై జనపనార సంచులను పంచిపెట్టారు. స్కూల్ విద్యార్థులు పరిశుభ్రత పచ్చదనం పెంపుదల కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని తెలియజేశారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలంటే పరిశుభ్రత పెరగాలని అధికారులు కార్మికులకు పంచాయతీలోని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చెన్న కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ భాను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రామ మోహన్, వెలుగు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



## మడకశిరకు హోం మంత్రి వంగలపూడి అనిత రాక..

### - పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా పట్టణంలో నిర్వహించనున్న సుపరిపాలన-తొలిఅడుగు బహిరంగ సభ సభాస్థలిని అదేవిధంగా ఇతర పర్యటన ప్రాంతాలను శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి పరిశీలించారు. మంత్రి వంగలపూడి అనిత సోమవారం పాల్గొననున్న కార్యక్రమాల ఏర్పాట్లపై వారు నాయకులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పర్యటన కార్యక్రమాలు సజావుగా జరిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు అదే విధంగా స్థానిక నాయకులకు వారు సూచించారు.ఈ కార్యక్రమం లో సీఐలు నగేష్ బాబు, రాజకుమార్, మండల కన్వీనర్ నాగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 23 క్రికెట్ స్టేట్ ప్రాబబుల్స్‌కు తాడిపత్రి క్రీడాకారుడు ఎంపిక




తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి ఆర్డిటి క్యాంపుకు చెందిన తవిశాల మహేంద్ర రెడ్డి అండర్ 23 క్రికెట్ స్టేట్ ప్రాబబుల్స్ కు ఎంపికైనట్లు కోచ్ భార్గవ్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. విజయనగరం లో జులై 18 నుంచి జులై 21 వరకు జరిగే మ్యాచ్లోలో పాల్గొంటున్నట్లు తెలిపారు. మహేందర్ రెడ్డి 2024 సంవత్సరంలో కూడా అండర్ 23 రాష్ట్రస్థాయి జట్టు కూడా సెలెక్ట్ కావడం జరిగింది.ఈ సంవత్సరం విజయనగరంలో జరిగే ప్రాబబుల్స్ మ్యాచుల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు సెలక్ట్ కావాలని, తాడిపత్రి క్రికెట్ సెక్రటరీ సాదిక్ వలి సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓల్డ్ గెస్ట్ హౌస్ పరిసరాల్లో శుభ్రత చర్యలు

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన ప్రజాసంక్షేమ పాదయాత్రలో భాగంగా సిద్దయ్యగుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఓల్డ్ మున్సిపల్ గెస్ట్ హౌస్ పరిసరాల నుంచి విషసర్పాలు బయటకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో, మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్ సమన్వయంతో, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి ఈ వీరేష్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఎన్డీఏ కూటమి నాయకులు పురుషోత్తం గౌడ్, , అడ్డగిరి శ్యామ్, సోమ్లా నాయక్, ఓం ప్రకాష్, , చిన్న లింగమయ్య, గంగాధర్, మహిళా నాయకురాలు జగ్గా నాగరత్నమ్మ, మహాలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం




**అనంతపురం, మేజర్ న్యూస్,** భారత ప్రభుత్వం ద్వారా నిర్దేశింప బడి జిల్లా కలెక్టర్, శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆదేశాల మేరకు సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ వారి మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ మరియు రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈరోజు అనగా 18-07-2025 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం నగర పట్టణంలో ప్రభుత్వ ఐ. టి. ఐ, శ్రీ బాలాజీ డిగ్రీ కళాశాల మరియు బాలయేసు డిగ్రీ కళాశాలల యందు నిర్వహించిన మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని క్రమశిక్షణ తో ముందుకు వెళ్లాలని సహాయ సంచాలకులు జి. అర్చన యువతకు సూచించారు.

రాష్ట్రంలో గత సంవత్సరం కాలం నుండి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం చిత్త శుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని,మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ, లీగల్ అథారిటీ సంస్థ, మెడికల్, పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని తెలిపారు. కొంతమంది యువత తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే శ్రీహరి, ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. తల్లిదండ్రులు వ్యయ ప్రయాసాలకు గురై పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో మీకు ఉన్నత చదువులు చదివించేందుకు స్కూల్లో కాలేజీలకు పంపుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి పది సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జి. అర్చన కళాశాలలో విద్యార్థుల తో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం అంశంపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జి. అర్చన,సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, శ్రీహరి, సబ్ ఇన్స్పెక్టర్. ఈగల్ శాఖ, స్వేర్ డ్రగ్ డి ఆడిక్షన్ సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ బి. అనిల్, జూనియర్ సహాయకులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి రెండవసారి నియామకం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బిజెపి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి రెండవసారి నియమితులయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ జిల్లా నూతన కమిటీ కమిటీ జాబితా విడుదల చేశారు. రెండోసారి నియామకంపై అశోక్ రెడ్డి మాట్లాడుతూ తాను 2012 నుంచి భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రారంభించి, పార్టీలో గత 13 సంవత్సరాలుగా అనేక బాధ్యతలను నిర్వహించాన్నారు. అనంతపురం నగర యువ మోర్చా పట్టణ అధ్యక్షులుగా, సోషల్ మీడియా పార్లమెంటు కన్వీనర్ గా, ఉమ్మడి అనంతపురం జిల్లా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులుగా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా , పార్టీలో క్రమశిక్షణ తో పనిచేస్తూ జిల్లాలో క్రియాశీలకంగా బిజెపిలో ఉంటూ ఎంతోమంది జాతీయ వాదంవైపు కార్యకర్తలను నిర్మాణం చేసారు, వారి పనితీరును మెచ్చి పార్టీ రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం వచ్చిందని తెలిపారు. ఎటువంటి రాజకీయ కుటుంబం నేపథ్యం లేకుండా దేశం కోసం జాతీయ భవాలతో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి బిజెపిలో అవకాశాలుంటాయని, బిజెపి పార్టీలో పనిచేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. నా పై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి , జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు , చిరంజీవి రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లాలో ఉన్న భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## యోగాసన స్పోర్ట్స్ పోటీలు నిర్వహణ



**- యోగా మాస్టర్ ఈశ్వరయ్య**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగాసనా స్పోర్ట్స్ పోటీలు ఈ నెల 27వ తేదీన జిల్లా పోటీలను పట్ట ణంలోని బిఎస్సార్ బాలికల పుర పాలక ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్నట్లు యోగ మాస్టర్ ఈశ్వ రయ్య తెలిపారు. అనంతరం వారు సాంస్కృతిక మండలిలో కరపత్రాలను విడుదల చేశా రు. తదుపరి వారు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వయ సు గలవారు ఈ పోటీలలో యోగా సాధకులుగా పాల్గొనవచ్చునని తెలిపారు. అన్ని రోగాలకు నివారణ యోగ ఒకటే అని తెలిపారు. నేడు దేశ ప్రపంచ స్థాయిలలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు తెలిపారు. చిన్ననాటి నుండే యోగాను అభ్యసనం చేసుకుంటే జీవితంలో రోగాలు రావు అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్ర శాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు, కట్టా రవి, ఆదినారాయణ, వెంకట లక్ష్మ య్య, తిరుమలేష్, సాయి ప్రసాద్, నాగరాజు, బాబ్జాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆధునిక కంప్యూటర్ విజ్ఞానమును పెంపొందించడమే మా లక్ష్యం

**- రిషి విద్యాలయ ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేటి విద్యా విధానంలో ఆధునిక కంప్యూటర్ విజ్ఞానమును పెంపొందించడమే మా పాఠశాల లక్ష్యము అని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైబర్ స్కేల్ అనుసంధానమైన సంస్థలోని పిల్లలకి రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై పట్టు సాధించడం కోసం వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరి గిందని తెలిపారు. అంతేకాకుండా ఆధునిక విజ్ఞానముతో రోబో తయారు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. కంప్యూటర్ల టీచర్లు పిల్లలకు రోబో టిక్ విజ్ఞానం యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు డిజి ల్యాబ్ కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి

**- దహన సంస్కారాలకు బిజెపి సహాయం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో నివాసముండే ముతుకూరు గణేష్ (45) అనారోగ్యంతో ఈరోజు తుదిశ్వాస విడిచారు. గతంలో మగ్గంపై ఆధారపడి జీవనం సాగించిన గణేష్, నాలుగు సంవత్సరాల క్రితం షుగర్ వ్యాధి కారణంగా ఒక కాలును కోల్పోయారు. అప్పటి నుండి తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, కుటుంబ అవసరాలను తీర్చలేని పరిస్థితికి చేరారు. గణేష్ కి మతిస్థిమితం లేని భార్య, పదవ తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు. ఈ దయనీయ పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఘటనపై తక్షణంగా స్పందించారు. వారి సూచన మేరకు ఆయన నియోజకవర్గ ఇన్?చార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఓబిలేసు, కలిసి దహన సంస్కారాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంతకేకాకుండా, మృతుడి కుమారుని భవిష్యత్తు కోసం హరీష్ బాబు ఇంటర్మీడియట్ చదివించే బాధ్యతను స్వయంగా తీసుకున్నారు. అనంతర కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని బీజేపీ నాయకుడు పోతుకుంట రాజు అందించారు. ఈ సందర్భంలో హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజల బాధను మన బాధగా భావించే మానవీయత బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యం. మంత్రి మార్గదర్శకంతో, ఇలాంటి కష్టకాలంలో సహాయంగా ఉండడమే మాకు ధర్మం. అని పేర్కొన్నారు.



## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

### పూర్వ విద్యార్థులు కళాశాలకు ఎంతో బలం..

### ఆన్లైన్ ద్వారా తన సందేశాన్ని వినిపించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ఆన్ లైన్ ద్వారా హాజరై మాట్లాడారు. ఈ కళాశాలలో అనేక మంది అధ్యాపకులు గొప్పగొప్ప అనుభవజ్ఞులైన వారు ఉన్నారని కొనియాడారు. ఈ కళాశాల వలననే అనేక మంది అనేక గొప్ప గొప్ప పదవులు అధిరోహించారని తెలిపారు. ఈ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులు ఇతర దేశాలలో ఉద్యోగం చేయడం వలన కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఇప్పుడు చదువుతున్నటువంటి విద్యార్థులకు మీ అనుభవాలు మీ సలహాలు, సూచనలు ఎప్పటికీ ఉండాలని కోరారు.

అనంతరం గౌరవ అతిథి ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న మాట్లాడుతూ.. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం మా అదృష్టమని, కుటుంబంతో కలిసినటువంటి అనుభూతి ఉంటుందని, పలుప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్నత పదవుల లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారు, స్వశక్తితో తమ సత్తా చాటిన వారు ఈ



సమావేశం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం వలన మనము వయసును మరచిపోయి తిరిగి ఈ రోజు యువకుల్లా మారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనంది స్తామని తెలిపారు. పూర్వ విద్యార్థులు కళాశాలకు తోడుగా ఉండాలని కోరా రు. అల్యూమిని అసోసియేషన్ కళాశాలకు బలమని, యూనివర్సిటీ అభివృద్ధి లో అల్యూమిని సభ్యుల సలహాలు, సూచనలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి మాట్లా డుతూ.. పూర్వ విద్యార్థుల తోడ్పాటు తో కళాశాల యూనివర్సిటీ ని మరింత ముందుకు తీసుకెళ్తుతామని తెలిపారు. రాబోవు కాలంలో పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెలుతామని తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చెయ్యాలని తెలిపారు. కార్యక్రమంలో దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆచార్య పి. సుజాత, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య ఎ.పి. శివ కుమార్, ఆచార్య ఎం. విజయ కుమార్, ఆచార్య ఎ. ఆనంద రావు, ఆచార్య కే.బి. చంద్ర శేఖర్, ఆచార్య భువన విజయ, ఆచార్య వి. సుమలత, ఆచార్య ఇ. కేశవ రెడ్డి, ఆచార్య కే. మాధవి, ఆచార్య ఇ. అరుణ కాంతి, ఆచార్య ఎస్. చంద్ర మోహన్ రెడ్డి, ఆచార్య కళ్యాణ్ కుమార్, డాక్టర్ జితేంద్ర గౌడ్, డాక్టర్ కళ్యాణి రాధా, ఆచార్య కే.ఎఫ్. భారతి, డాక్టర్ అజిత, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ బి. ఓం ప్రకాష్, మాజీ ఆచార్యులు వి. శంకర్, పూర్వ విద్యార్థులు వై.వి.వి. ప్రసాద్, 1980 ఈఈఈ విభాగం, గౌతం సింగ్ నేగి నావెల్ 1984 ఈ ఈ ఈ విభాగం, శ్రీ.కృష్ణ ప్రసాద్, 1971 ఈ ఈ ఈ విభాగం జయదీశ్వర్ రెడ్డి 1990 సివిల్ విభాగం, డాక్టర్ జీ. అనిల్ కుమార్ రెడ్డి 1989 ఈసీఈ విభాగం, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో 75 సంవత్సరాల శేషయ్య అదృశ్యం.

### వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కేసు నమోదు విచారణ.



**అనంతపురం క్రైమ్.మేజర్ న్యూస్** : నగరంలోని శారద నగర్ లో పూల వ్యాపారం చేసుకునే శేషయ్య మధ్యాహ్నం సమయంలో తన భార్యకు క్యారేజీ తెస్తారని శారదానగర్ నుంచి నవోదయ కాలనీకి వెళ్ళాడని అయితే ఎంతకు తిరిగి రాకపోవడంతో ఇంటికి వెళ్లి పరిశీలించగా శేషయ్య కనబడకపోవడంతో వన్టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు వన్ టౌన్ పోలీసులు గుర్తిస్తాయిలో విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు.

## ఉరవకొండలో ఎంఆర్పిఎస్ నియోజకవర్గం సమీక్ష సమావేశం.



**కూడేరు మేజర్ న్యూస్**: ఎం ఆర్ పిఎస్. వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి. నియోజకవర్గం వారిగా, ఎం ఆర్ పి ఎస్. నూతన కమిటీలను ఎంపిక చేస్తూ. అలాగే ప్రతి గ్రామ దళిత కాలనీ యందు ఎం ఆర్ పి ఎస్ జండా కట్ట ఆవిష్కరణకు ఏర్పాటు చేయు గురించి శనివారం ఉరవకొండ నందు ఎమ్మార్పీఎస్ నాయకులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచన మేరకు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికిసభాధ్యక్షులు గుంతకల్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎం.రాజు మాదిగ నిర్వహించారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ ఎం ఎస్ పి.అనంతపురం జిల్లా అధ్యక్షులు బందారు కదిరప్పమాదిగపాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుప్రతి గ్రామంలో కమిటీ, జెండా దిమ్మెల నిర్మించాలని గత నెల 5వ తేదీ నుంచి జిల్లాలో గ్రామ కమిటీలు జండా దిమ్మెలు నిర్మాణం చేపట్టడం జరిగింది. మిగిలిన వాటిని ఆగస్టు 13 లోపల పూర్తి చేయాలని అదేవిధంగా ఆగస్టు 17న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అనంతపురం జిల్లా పర్యటనకువస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ కన్వీనర్ కూడేరు రాజు. కోకన్వీనర్లు కొత్తకోట ఎర్రిస్వామి. కమ్మూరు వన్నూరప్ప. ముద్దలాపురం సత్యమయ్య, విహెచ్పి ఎస్ కలగళ్ళముత్యాలు, విడపనకల్లు బలరాం, కూడేరు బాబు, కూడేరు రాము, రాయదుర్గం యువసేన నాయకులు సవారప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాల ఏర్పాటుకు
# చర్యలు తీసుకోవాలని వినతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ప్రసిద్ధ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వేద పాఠశాల ఏర్పాటుకు అన్ని రకాల అనువైన వాతావరణ పరిస్థితులు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటుకు తమ వంతు కృషి చేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవ నాయక్ దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. శనివారం కేశవ నాయక్ సంబంధిత వినతి పత్రాన్ని ఆలయ ఈవో రమేష్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహస్వామి దర్శనార్థం ఉమ్మడి అనంత జిల్లాతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారని గుర్తు చేశారు. దేవస్థానానికి వేలాది ఎకరాల భూములు ఉన్నాయని, ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటుకు ఇలాంటివి కలిసొచ్చే అంశాలని గుర్తు చేశారు. వేద పాఠశాలతో పాటు వృద్ధాశ్రమం, అనాథ ఆశ్రమం, గోశాల లాంటివి ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల ఆకాంక్ష మేరకు వేద పాఠశాల ఏర్పాటు ప్రతిపాదనను దేవదాయ శాఖకు పంపాలని ఆయన విన్నవించారు. ఈవో రమేష్ బాబు మాట్లాడుతూ తమ వినతిని దేవాదాయ శాఖ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే పీ4 లక్ష్యం ఎంపీడీవో రవి ప్రసాద్

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ 4 అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. బూదగవి, వెలిగొండ గ్రామాల్లో 20 శాతం పేదల గుర్తించేందుకు ఎంపీడీవో రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తో కలిసి గ్రామసభలు నిర్వహించారు. బూదగవి పీర్ల చావడిలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో అధికారులు పీ 4 ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. పేదల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకే ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రామంలో అవసరమైనంత నిరుపేదలను గుర్తించి వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తేవాలన్నదే పీ4 లక్ష్యంగా గుర్తు చేశారు. ఎంపిక చేసిన పేదలకు సాయం చేసేందుకు ఉన్నత స్థితిలో ఉన్న కొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదింటి పిల్లలను చదివించడం, పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించి వారికి జీవనోపాధి కల్పించడం, అనారోగ్య సమస్యలతో చితికిపోయిన కుటుంబాలను తమ వంతు సాయం అందించి ఆదుకోవడానికి మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. గ్రామంలో 26 మంది పేద కుటుంబాలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. వెలిగొండ గ్రామంలో గ్రామసభను నిర్వహించి పేదరికంలో ఉన్న కుటుంబాలను ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, ఉపాధి ఏపీవో రవి ప్రసాద్, మాజీ సర్పంచ్ చిత్రగుడి చిరంజీవి, వీఆర్వో కృష్ణ కీర్తి, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొడుకు ఆకలి తీర్చాలన్న ఆ తల్లి తప్పనే శాపమైంది...

### అల్లారు ముద్దుగా పెంచుకున్న రెండేళ్ల కుమారుడు కళ్ళ ముందు విలవిలలాడుతుంటే ఆ తల్లి మనసు చలించిపోయింది.



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** : నేను ఏ పాపం చేశాను తండ్రి నా కొడుకుకు ఇలాంటి మరణాన్ని ఇచ్చావ్ అంటూ తల్లి కన్నీరు పెట్టుకున్న తీరు అందరిని కలచి వేసింది. అనంతపురంలోని శివారు ప్రాంత తపోవనం పరిధిలో ఉన్న దంపతులు అభిషేక్, అంజినమ్మకు రెండేళ్ల కుశల్ బాలుడు ఉన్నాడు. కొడుకు ఆకలి తీర్చాలని దోసెను తినమని ప్లేటులో తల్లి అంజినమ్మ ఇచ్చింది. ఆకలితో ఒక్కసారిగా దోసెను తినబోయిన ఆ చిన్నారికి గొంతులో దోస ముక్క ఇరుక్కుపోయింది. ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లి కింద పడిపోయాడు. గమనించిన తల్లి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న రెండేళ్ల కుమారుడు కళ్ళముందే.. కళ్ళు మూయటంతో తల్లి మనసు తల్లడిల్లింది. ఆసుపత్రిలో కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు కంటతడి పెట్టించింది.

## హంద్రీనీవా కాలువ భూమి కబ్జా

### వ్యవసాయ భూమి గా కన్వర్షన్ కు యత్నం

**హిందూపురం మేజర్ న్యూస్**: రూరల్ మండలం చెలివెందుల గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ పక్కన ఉన్న భూమిని ఓనచిగురు ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా ఆ భూమిని వ్యవసాయ భూమి గా కన్వర్షన్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వివరాలు మేరకు హంద్రీనీవా కాలువ కోసం ప్రభుత్వం భూసేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించింది. హంద్రీనీవా కాలువకు సంబంధించి ఎల్ పి ఎం నెంబర్ 4655 లో 44 సెంట్లు, ఎల్ పి ఎం నెంబర్ 4623లో 50 సెంట్లు స్థలాన్ని ఓన చిగురు ఎంటర్ప్రైజెస్ వారు బయట వ్యక్తులతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అవినీతి అధికారుల అండదండలతో ఆ భూమిని వ్యవసాయ భూమిగా కన్వర్షన్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు మేల్కొని సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఉందని ఆప్రాంత ప్రజలు రైతులు చర్చించుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వుదుగూరు గ్రామానికి చెందిన శివకుమార్ (28) ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలానికి సమీపంలోని మద్దనకుంట గ్రామ పొలిమేర సిరా రోడ్డు ఫారెస్ట్ దగ్గర గత గురువారం 17వ తేదీన గత కొంతకాలంగా బెంగళూరు నందు జీవనం సాగిస్తున్నాడు. అక్కడి నుండి స్వగ్రామం కు వస్తూ ఉండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తన ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు రెండు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు కావడం వలన అదే రోజు బెంగళూరులోని విక్టోరియా ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు పాలై శనివారం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## సిపిఎం నాలుగవ పట్టణ మహాసభ




కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని ఎన్జీవో హెూమం నందు శనివారం సిపిఎం పార్టీ పట్టణ నాలుగవ మహాసభను నిర్వహించారు.ఈ మహా సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు వి.రాంభూపాల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నారు. అలాగే కదిరి పట్టణంలో ప్రజా సమస్యలపై కేంద్రీకరించి పని చేయాలని పిలుపునిచ్చారు. గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు కదిరి పట్టణంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ఆందోళన, పోరాటాలను సమీక్షించి భవిష్యత్తులో కదిరి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. అనంతరం సిపిఎం పార్టీ కదిరి ప్రాంతీయ కమిటీ 11 మందితో ఎంపిక చేశారు. కార్యదర్శి గా జగన్మోహన్, సభ్యులు గా బాబ్జాన్, జి ఎల్ నరసింహులు, సాంబ శివ, శంకర్ రెడ్డి, రామ్మోహన్, ముస్తాక్, శాంతి భాయి, మాబు న్నిసా, శివ, హరినాథ్ రెడ్డి లతో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నికయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు జి.ఎల్ నరసింహులు, జంగాలపల్లి పెద్దన్న, జడ్పీ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను విజయవంతం చేయండి..




లేపాక్షి, మేజర్ న్యూస్ :ఉద్యమంలో నిరంతరం పోరాటం చేసి పేదల పక్షాన నిలబడి ప్రాణాలను లెక్క చేయకుండా బానిసత్వ నిర్మూలన కై దున్నేవాడికే భూమి ఇవ్వాలని, పెత్తందారి భూస్వాముల దౌర్జన్యాలపై 100 ఏళ్ల పోరాటం సాగించిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని లేపాక్షి సిపిఐ కార్యదర్శి గౌతం కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కంచి సముద్రం పరిధిలోని ఐదు కల్లా సదాశివ నగర్ లో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన పార్టీ సభలకు పెద్ద ఎత్తున ఇంటికో బండి కాలనీ లారీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని కార్మికులు, కర్షకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 31 ఆగస్టు 1 న జిల్లాలోని ధర్మవరంలో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, సహాయ కార్యదర్శిలు నాగరాజు, వెంకటేశులు, ఏఐటీయూసీ కార్యదర్శి గోవింద్, జగదీష్, మధు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవతో ... వైద్యం పూర్తిగా ఉచితం

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కదిరిలోని ఆర్.ఎస్.రోడ్డులో గల సిమ్స్ హాస్పిటల్ లో పూర్తి ఉచిత వైద్యం అందిస్తున్నట్లు సిమ్స్ ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఆసుపత్రి నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవను కొనసా గించడం జరుగు తోందని తెలియ జేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల విష జ్వరాలకు, రక్తంలో ఇన్ఫెక్షన్స్,అపెండిక్స్,పైల్స్,హెర్నియా,వెరికోస్ వెయిన్స్,సెల్యూలైటీస్ డయబెటిక్, హైడ్రోసిల్,కిడ్నీ ల్లో రాళ్ళకు, సున్తీ,రొమ్ములో గడ్డలు, ప్రేగు ల్లో పుండ్లకు,విరిగిన ఎముకలకు కట్లు కట్టబడును, ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 7893855143, 80747 59091, 99489 13303 లకు సంప్రదించవచ్చని తెలిపారు.

# ఈవీఎం ప్రభుత్వంలో కన్నార్పకుండా 143 అబద్ధాలు

### - వైకాపా కార్యకర్తలు కనబడితే కేసు, లేస్తే కేసు, కూర్చుంటే కేసు,

### - యోగేంద్రకు రూ.300 కోట్లు ఖర్చు చేయడం ఏంటి? - సాక్షి టీవీకి ఇబ్బందులు చేస్తున్నారు

అగళి మేజర్ న్యూస్: 2014 ముందు ఎన్నికల్లో రైతుల రుణమాఫీ చేసి పత్రాలను ఇవ్వడం జరిగిందని బ్యాంకులో మహిళలు తాకట్టుపెట్టిన బంగారు నగలను విడిపిస్తానని హామీలు ఇచ్చి మోసం చేశాడని,2024 ఎన్నికల్లో కన్నార్పకుండా అన్ని అబద్ధాలు చెప్పి 143 అబద్ధాలు చెప్పాడని 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ అని 18 ఏళ్ల నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల రూ.1500 ఇస్తానని, డిగ్రీలు చదువుకున్న వారికి ప్రతి నెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీగా రుజువైందని వైయస్సార్సీపి రాష్ట్ర ఆర్గనైజేషన్ కమిటీ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం శ్రీ శంకరేశ్వర స్వామి ఆలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాక్షి టీవీ ని సరిగా రానీయకుండా చేస్తా ఉన్నారని ఏబీఎన్,ఈటీవీ, టీవీ5 ,మహా టీవీ మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ జగన్మోహన్ రెడ్డి పాలనపై వ్యతిరేకత భావం కలిగేటట్లు ప్రజలకు చూపిస్తున్నారని అన్నారు. ప్రజల కోసం త్యాగం చేసిన కుటుంబం అది అని కార్యకర్తల మీద కారు ఎక్కించమని చెబుతాడా మాట్లాడాడానికి బుద్ధి జ్ఞానం ఉండాలి టిడిపి పార్టీ నాయకులకు,కార్యకర్తపై కారు , ఎక్కించండ్రా, ఎక్కించండ్రా అన్నాడంటూ కేసులు పెట్టడం ఏంటి టిడిపి వారు అన్నం తింటున్నారా గడ్డి తింటున్నారా అని విమర్శించారు. 20 లక్షల



మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానని అన్నాడు ఇప్పించాలంటే మన అగళి మండలం నుంచి 5000 మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని ఎద్దేవా చేశారు. అన్నదాత సుఖీభవకు ఇప్పటివరకు డబ్బులు రైతులకు జమ చేయలేదని ప్రశ్నించారు. అదృష్టవశాత్తు 2027 నాటికి జెమినీ ఎన్నికలు వస్తే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రతి కార్యకర్త ముఖ్యమంత్రిగా చూడాలనే ఏకైక లక్ష్యంతో పనిచేసి అగళి మండలం నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని వజ్ర భాస్కర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వజ్ర భాస్కర్ రెడ్డి,. హెచ్.బి. నరసే గౌడ్,రంగే గౌడ్, ఈరలక్కప్ప, జడ్పిటిసి లు అనంతరాజు, భూతరాజు అడ్వకేట్ అశ్వత్ నారాయణ ఆనంద రంగారెడ్డి, శ్రీ లీల, అంజలి,నరసింహామూర్తి రవిశేఖర్ రెడ్డి,ఉగ్రప్ప, స్టూడియో శ్రీనివాస్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికాని వారికి శీఘ్రంగా వివాహం జరుగుటకు రుక్మిణి కళ్యాణం

### - పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రణవానంద దాస్ స్వామిజి

అనంతపురం, మేజర్ న్యూస్ : పెళ్లి కాని వారు, పెళ్లి త్వరగా కావాలని కోరుకునేవారు, చక్కని వరుడు/వధువు దొరకాలని కలలు కనేవారు, పెళ్లి కావడం బహుకష్టంగా ఉన్నవారు, పెళ్ళికి ఆటంకాలు వున్న వారు, గ్రహస్థితులు అనుకూలంగా లేని వారి కొరకు రెండవసారి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రుక్మిణి కళ్యాణం నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించిన పోస్టర్ ను సికింద్రాబాద్ లోని బీ హెచ్ ఈ ఎల్ రామాలయం, గాయత్రి దేవాలయం లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ప్రవచనకర్త శ్రీమాన్ ప్రనవానంద దాస్ స్వామిజి



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువతీ యువకులు చదువులు మరియు ఉద్యోగం తో పాటు జీవితం లో స్థిర పడాలనే ఆలోచనతో వివాహాలను వయిదా వేయడం వలన వయసు పై పడి వివాహాలు జరగడం కష్టతరం అవుతుందని ముఖ్యంగా తల్లి తండ్రులు ఎంతో ఒత్తిడికి గురువతున్నారని అటువంటి వారి కొరకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని స్వామిజి కోరారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ శీగ్రంగా వివాహం జరగాలనే ఉద్దేశంతో మన పూర్వీకులు భాగవతం లో ఒక చక్కని మార్గాన్ని తెలిపారని అదే రుక్మిణి కళ్యాణం అని ఈ రుక్మిణి కల్యాణాన్ని ఈ నెల 27వ తేదిన ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు హౌసింగ్ బోర్డు లోని భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వహిస్తున్నామని ఆసక్తి కలవారు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ 8712345520, 9666756921 నందు సంప్రదించగలరు. ఈ కార్యకమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## మురికి నీటితో నిండిన డ్రైనేజీలను శుభ్ర పరచిన వైసిపి నేత

హిందూపురం మేజర్ న్యూస్:- మున్సిపల్ పరిధిలోని (31 వ వార్డు) హస్నాబాద్ లో కొన్ని వీధుల్లో డ్రైనేజీలు మురికి నీటితో నిండుకొని దుర్వాసన వెదజల్లుతుంది. డ్రైనేజీల్లో చెత్తా చెదారం మురికి నీరు నిండు కోవడం తో ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు వృద్ధి చెంది పిల్లలు, వృద్ధులు రోగాలకు బారిన పడే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య కారణంగా డ్రైనేజీలు మురికి నీటితో నిండుకొని దుర్వాసన వస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతం ప్రజలు వై సిపి నేత రహమత్ అనే వ్యక్తి దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే రహమత్ స్పందించి ఎవరో వస్తారు ఏదో చేస్తారని అని ఎదురు చూడకుండా ఆయనే స్వయంగా పారిశుద్ధ్య కార్మికులు వాడే పారతో డ్రైనేజీ ల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం మురికి నీరు వెలికి తీసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఓ ప్రక్క అధికారులు మరో ప్రక్క ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ డ్రైనేజీ ల్లో పేరుకుపోయిన మురికి నీటిని శుభ్ర పరచడం లో విఫలమయ్యారని ఆ ప్రాంత ప్రజలు



ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు శుభ్ర పరచడం తో స్థితిలావస్థకు చేరుకున్న డ్రైనేజీలు మరమత్తులు చేశారు.వైసీపీ నేత రహమత్ ఎంతో దృడ సంకల్పంతో డ్రైనేజీలు ఆయనే స్వయంగా శుభ్రపరచడం, డ్రైనేజ్ కాలవలు మరమ్మత్తులు చేయడం హర్షించ దగ్గ విషయమని ఆ ప్రాంత ప్రజల పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కమలానగర్‌లో యువకుడు మిస్సింగ్

### పోలీసులు కేసు నమోదు విచారణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని కమలానగర్ లో బ్యాగుల వ్యాపారం చేసే స్వరూప్(25)



కనపడకపోవడంతో స్థానికంగా ఉన్న వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్ టౌన్ పోలీసులు కేసు, నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.



## పి-4 సర్వే పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అధికారులతో సమీక్ష

అమరాపురం మేజర్ న్యూస్ జులై 19: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి-4 సర్వేపై స్థానిక ఎంపీడీవో అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పి -4 సర్వే స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి మరియు స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు ఈరన్న హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, పి -4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని ప్రజలకు బహిర్గతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాల మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు. పేదలు ఎవరో ధనవంతులెవరో పి -4 యాప్ డౌన్లోడ్ చేసుకుని అందులో అప్లోడ్ చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఇప్పటికే మండలంలోని గ్రామపంచాయతీ పి-4 సర్వే చాలా వెనకబడి ఉన్నారని, అధికారులు ఈ కార్యక్రమం పై నిర్లక్ష్యం చేయకూడదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఎంపీడీవో రామారావు హాజరైన సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మారుతి ప్రసాద్, ఎంఈఓ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రభుత్వానికి మంచి స్పందన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలలో మంచి స్పందన లభిస్తుందని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఆయన టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలను వివరిస్తూ.. సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు. సమస్యలను, ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి, వాల్మీకి సాధికార సర్వే కందుల ఓబుల పతి ,ఆత్మకూరు మండల అధ్యక్షుడు అంకె ఆనందు ,డీలర్ వస్తురీరప్ప, బూతు కన్వీనర్ మూడిండ్ల ఆది, గ్యాస్ శ్రీనివాసులు ,బూత్ కన్వీనర్ రామదాసు, కొండారెడ్డి ,అక్కలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఉద్యోగాలకు 30 మంది అభ్యర్థులు ఎంపిక

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నీలకంఠా పురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో శని వారం ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ ఉద్యోగాలకు మొత్తం 50 మంది నిరుద్యోగులు హాజరు కాగా వారిలో 30 అభ్యర్థులను సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే హైదరాబాద్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సంస్థ ప్రతినిధులు దివ్య, రఫిక్ భాష, నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు...



# చేనేతలకు కూటమి ప్రభుత్వం సహకారం

**- 292 మంది గుర్తింపు పొందిన కార్మికులకు ఒకటిన్నర కోటి రూపాయలు మంజూరు**

**- 143 మందికి తొలి విడతగా 59 లక్షల విడుదల - సబ్సిడీ పొందిన చేనేత లకు అవగాహన సదస్సు**



హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సహకారంతో హిందూపురంలోని చేనేత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం చే స్మాల్ హ్యాండ్లూమ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా 292 మంది గుర్తింపు పొందిన చేనేత కార్మికుల కోసం ఒక కోటి 51 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లబ్ధి పొందిన చేనేత కార్మికులకు తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రం వద్ద అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని చేనేత కార్మికులకు అండగా ఉండాలని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కృషితో ఒక కోటి 51 లక్షలు కేంద్ర ప్రభుత్వం తో మంజూరు చేయించించరన్నారు.తొలివిడతగా 143 మంది లబ్ధి పొందే చేనేత కార్మికులకు 59 లక్షల విడుదల చేస్తూ చేనేత అభివృద్ధి సంస్థ చే ఉత్తర్వులు వెలువడ్డాయని. దీని ద్వారా చేనేతలు తమ వృత్తిలో నైపుణ్యం సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ ప్రాజెక్టు కింద చేనేత కార్మికులు కేటాయించిన చేనేత పరికరాలు ఎలక్ట్రానిక్ జాకార్డులు, వర్క్ షెడ్ ల కోసం దరఖాస్తు చేసుకోక వారిని గుర్తించి 43 మందిని ఎంపిక చేశారన్నారు. 90% కేంద్ర ప్రభుత్వం కేవలం 10 శాతం లబ్ధి పొందే కార్మికుల ద్వారా సబ్సిడీ పరికరాలు పొందుతున్నారన్నారు. చేనేత కార్మికులు ఈ అవకాశము చక్కగా సద్వినియోగం చేసుకొని ప్రగతివైపు పయనించాలన్నారు.ఇంకా రెండు మూడు విడతల్లో మిగతా వారిని కూడా అందుతాయని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి రామకృష్ణ, నవీన్, స్కిల్ డెవలప్మెంట్ హరికృష్ణ ,బాలకృష్ణ , బిజెపి నాయకులు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పూజారి రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తారాస్థాయికి కక్షసాధింపు రాజకీయాలు

**- ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై అనంత వెంకటరామిరెడ్డి విమర్శ**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. మద్యం అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడంపై ఆయన స్పందించారు. ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతోనే వైసీపీలోని కీలక నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. 2014-19లో చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు, సన్నిహితులపై దాదాపు 13 అవినీతి కేసులు ఉన్నాయని, ఇందులో మద్యం కుంభకోణం కేసు కూడా కీలకమైందన్నారు. ఈ కేసులను నిర్వీర్యం చేసేందుకు నేడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. 2014%-%19 మధ్య లిక్కర్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని, అలాంటి చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిపై కక్షసాధింపుతో ఎదురు కేసులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో ఒక్క బెల్ట్ షాపు లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం దుకాణాలు నిర్వహించిందన్నారు. కానీ నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డి వైఎస్ జగన్‌కు సన్నిహితంగా ఉంటారని, అందుకే ఆయన్ను అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబు చర్యలకు తప్పకుండా భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిట్ కట్టుకథలతో అల్లుతున్న మద్యం అక్రమ కేసు న్యాయస్థానాల్లో నిలబడదని తెలిపారు.

# గ్రామాల్లోకి వెళ్లి చూడండి.. మేము చేసిన అభివృద్ధి కనిపిస్తుంది

**- వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూటి ప్రశ్న**

**-రూరల్ మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీ.సీ. కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ గారితో కలసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నా యి.. అందకపోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకుచేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో రూ .2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, రూ. 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి రూ.22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో రూ. 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ , క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి రూ. 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో కూటం ప్రభుత్వ ఏడాది పాలన లో చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని... గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర భారీ ర్యాలీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో జీసస్‌నగర్ లో గల భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు భారీ ర్యాలీని టవర్ క్లాక్ నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా జీసస్ నగర్ భాష్యం స్కూల్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకృతిని నాశనం చేయొద్దు- మన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. పరిశుభ్రత పాటిద్దాం, ప్రకృతిని కాపాడుదాం మొక్కలు నాటండి, భవిష్యత్తును కాపాడండి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దాం అని నినాదాలు చేస్తూ టవర్ క్లాక్ దగ్గర ర్యాలీని నిర్వహించారు. మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లుగా నా వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. తర్వాత సప్తగిరి సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ మీదుగా భాష్యం స్కూలుకు చేరుకున్నారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల రాయలసీమ సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పర్యావరణ పరిరక్షణను కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ఆ మొక్కను సంరక్షించాలని మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా, స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని పిల్లలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ ,వైస్ చైర్మన్ హనుమంతరావు ,డైరెక్టర్ సాకేత్ రామ్, సీఈఓ అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జెడ్ .ఇ .ఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ , హెచ్ ఎం షకీలా బేగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ విద్యా విధానం వద్దు... రాష్ట్ర విద్యా విధానం కావాలి

### - ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం వల్ల ఉన్నత విద్య పూర్తిస్థాయిలో నిర్వీర్యమైందని, దీంతో డిగ్రీ కళాశాలల్లో , విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పడిపోయాయని, జాతీయ విద్యా విధానా న్ని రద్దుచేసి రాష్ట్ర విద్యా విధానాన్ని తీసుకురావాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శివకుమార్, ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి జాతీయ విద్యా విధానం వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష గా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో జీవో నెంబర్ 77 వలన డిగ్రీ, పీజీ కళాశాలలో చదివే విద్యార్థులకు పూర్తిగా ఫీజు రీయింబర్స్మెంట్ కావడం వల్ల అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. జీవో నెంబర్ 77 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ నాయకులు వినయ్, హరి, వంశీ, సూరి, మంజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖలో సంస్కరణలపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలకు సిద్ధం కావడంతో ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. శనివారం విజయవాడలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో పంచాయతీల పున: వర్గీకరణ సమీక్ష సమావేశం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఓఎస్డి వెంకటకృష్ణ, రీ గ్రూపింగ్ కమిటీ సభ్యులు ఏడిసి చైర్మన్ సత్యనారాయణ, నాగార్జున సాగర్ కన్వీనర్, సభ్యులు ఆనంద్ , శ్రీదేవి ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాలులో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వర్ల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖలో గ్రామపంచాయతీల అప్ గ్రేడేషన్, పంచాయతీ కార్యదర్శుల పేరు మార్పు, గ్రామ పంచాయతీ కి సిబ్బంది కేటాయింపు తదితర సంస్కరణలను ప్రభుత్వం తీసుకోవడంతో ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ , కమీషనర్ కృష్ణ తేజ , రీ గ్రూపింగ్ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి లకు త్వరగా పదోన్నతులు వచ్చే అవకాశం ఉండడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమైక్య ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు సంగమేష్, కమిటీ సభ్యులు కొండలు, రాజేష్, చిరంజీవి, ఖాదర్ బాషా, శ్రీనివాస్, హరీష్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.




# దేవాలయ ఆస్తులపై విచారణ



రాయదుర్గం, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ఆస్తులు పై శనివారం దేవాదాయశాఖ అధికారులు విచారణ చేపట్టారు. గత వారం రోజుల క్రితం బసవరాజు శాస్త్రి అనే వ్యక్తి దేవాదాయ ఆస్తులుపై విచారం జరిపి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి సమర్పించడంతో విచారణ చేపట్టినట్లు ఎండోమెంట్ అధికారులు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండోమెంట్ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసిందికణేకల్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ చిక్కనేశ్వర స్వామి ఆలయం ఆలయానికి కోట్ల రూపాయల విలువచేసే బిజినెస్ కాంప్లెక్స్ ఒక పెద్ద కల్యాణ మండపం ఒక చిన్న కళ్యాణమండపం మరియు సంవత్సరానికి హుండీ ఆదాయము గలదు ఆలయానికి సంబంధించిన బిజినెస్ కాంప్లెక్స్ మరియు కళ్యాణమండపం మొత్తం ఆస్తులను కొంతమంది ప్రవేట్ వ్యక్తులు వారి సొంత పేరు మీద గుత్త రసీదు ఉన్నాయని ఈ విషయమై చాలాసార్లు పిజిఆర్ఎస్ నందు మరియు దేవదాయ శాఖ వారికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోలేదు ఒక్కసారి ఈ విషయమై కనేకల్ గ్రామం నందు విచారణ జరిపి ఆలయ ఆస్తులను ఆలయం పేరు మీద చేయించి ఆస్తులపై వచ్చు ఆదాయం ఆలయానికి చేరేటట్లు చెయ్యగలరని ఫిర్యాదారుడు జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. ఆలయం ఆస్తులు ఆలయం పేరు మీద ఎందుకు లేదు మరియు 1999లో ఎండోమెంట్ వారి ఉత్తర్వులతో ఆలయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది కానీ అప్పటినుండి ఇప్పటివరకు మరి ఒక కొత్త కమిటీలు ఎన్నుకోలేదు. 1999 ఎన్నుకున్న ఆలయ ధర్మకర్త ఎనిమిది సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. అయినా కొత్త కమిటీ ఎన్నుకోలేదు ఈ విషయం గురించి ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు ఆలయంలోని ఉండి లెక్కింపుకు మాత్రం వస్తారు మిగతా విషయాలలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు కావున తమరు ఒకసారి ఈ ఆలయం యొక్క పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి ఆలయం చుట్టూ ఉన్న బిజినెస్ కాంప్లెక్స్ మరియు ఆలయ ప్రాంగణమునందు ఉన్న కళ్యాణమండపం ఎవరికి చెందినవి అని ఒకసారి విచారణ జరిపించవలసినదిగా అధికారులను జిల్లా కలెక్టర్ ని కోరడంతో కోరారు. దీనితో కలెక్టరు అధికారులను విచారణకు ఆదేశించడంతో శనివారం శ్రీ చిక్కనేశ్వర దేవాలయ ఆస్తులను పరిశీలించారు.

# డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించి తేదీలు ప్రకటించాలి

### - డిగ్రీలో ఇంటెన్సివ్ విధానం రద్దు చేయాలని విద్యార్థులకు మానసిక నైతిక ఒత్తిడి తగ్గించాలి

### - అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్న డిగ్రీ అడ్మిషన్స్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రారంభించకపోవడం డిగ్రీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దౌర్భాగ్యం అని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓటూరు పరమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి అంబేద్కర్ సర్కిల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వ కళాశాలలో పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంది. దానికి ప్రత్యేక నిదర్శనం రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి అయిపోయింది. ఇప్పటివరకు డిగ్రీ చదవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాలు కల్పించకపోవడం బోధించడానికి అధ్యాపకులు లేక విద్యార్థులు కూర్చొని చదువుకోవడానికి తరగతి గదులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్నత విద్య మండలి మేజర్ మైనర్ విధానాలను తీసుకొస్తామని చెబుతూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది చదువు చెప్పడానికి అధ్యాపకులు కూర్చోవడానికి తరగతి గదులు లేని సందర్భంలో మేజర్ మైనర్ విధానం అవసరం లేదు వాటిని వెంటనే రద్దు చేయాలని అదే విధంగా విద్యార్థుల్లో నైపుణ్యత నేర్పించడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని వెంటనే డిగ్రీలో ఇంటెన్సివ్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులకు మానసిక నైతిక ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో ఆఫ్లైన్ విధానం అడ్మిషన్లను వెంటనే ప్రారంభించాలని కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు నాగభూషణ్, విజయ్, సోమశేఖర్, సాయికుమార్, విజయ్, వీరు, జైవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ భూమి కబ్జా

### - కన్వర్షన్ చేయకుండానే అమ్మకాలు చేస్తున్న వసచిగురు ఎంటర్ప్రైజెస్..

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండలం చెలివెందుల గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ పక్కన ఉన్న భూమిని వసచిగురు ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా కన్వర్షన్ లేకుండానే బయట ప్రైవేట్ వ్యక్తులకు వస చిగురు ఎంటర్ప్రైజెస్ అక్రమ రిజిస్టర్ చేస్తున్నారు. వివరాలు మేరకు హంద్రీనీవా కాలువ కోసం ప్రభుత్వం భూసేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించింది. హంద్రీనీవా కాలువకు సంబంధించి ఎల్ పి ఎం నెంబర్ 4655 లో 44 సెంట్లు, ఎల్ పి ఎం నెంబర్ 4623లో 50 సెంట్లు స్థలాన్ని కన్వర్షన్ చేసుకోకుండా వస చిగురు ఎంటర్ప్రైజెస్ వారు బయట వ్యక్తులకు అమ్ముకుంటున్నారు.అధికారుల అండదండలతో ఆ భూమిని వ్యవసాయ భూమిగా కన్వర్షన్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ శాఖ అధికారులు మేల్కొని సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఉంది.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా డాక్టర్ పోగుల నాగేంద్ర..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ప్రకటించారు. అనంతపురం, బెంగుళూరు లలో గత 14 సంవత్సరాలుగా హోమియోపతి డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ.. సమాజ సేవ చేస్తూ భారతీయ జనతా పార్టీలో కూడా ఉత్సాహంగా పనిచేస్తున్న హోమియోపతి డాక్టర్ పోగుల నాగేంద్ర కి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా డాక్టర్ పోగుల నాగేంద్ర మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీలో నాకు జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, జిల్లా అధ్యక్షుడు కొనుగొండ్ల రాజేష్ కి, రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులు అందరికీ పేరుపేరునా డాక్టర్ నాగేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కార్యదర్శి ఎన్నికైన డాక్టర్ పోగుల నాగేంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యదర్శిగా డాక్టర్ పోగుల నాగేంద్ర నియమితులు కావడం పట్ల పలువురు నగర ప్రముఖులు, బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## అయ్యప్ప స్వామి ఆలయానికి శఠగోపం అందజేత

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని వడి?వారిపల్లికి చెందిన తొట్లి చెవిరెడ్డి, రమాదేవి కుమారుడు తొట్లి అశోక్ కుమార్ రెడ్డి సతీమణి భవిత, సుమోదా,కనిష్క్ రెడ్డి,లక్ష్మీపతి రెడ్డి,శ్రావణి కుటుంబ సభ్యులు ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానం లో శనివారం పూజలు నిర్వహించి,స్వామి వారి పాదుకలు శఠగోపం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నా యుడు గురుస్వామికి అందించారు. వడ్డివారిపల్లి గ్రామానికి చెందిన భక్తుడు తొట్లి చెవిరెడ్డి రమాదేవి దంపతుల కుమారుడు నేవీ ఉద్యోగి తొట్లి అశోక్ కుమార్ రెడ్డి సతీమణి భవిత గతంలో ముంబై నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్న సందర్భంగా స్వామి వారి పాదుకలు సమర్పిస్తామని తెలిపారన్నారు. ఇందులో భాగంగా స్వామి వారి పాదుకలు తయారు చేసిన శఠగోపం ఆలయానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ముందుగా శ్రీ విద్యా గణపతి స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శివాలయంలో పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో స్వామివారికి దీప, ధూపం, కాయకర్పూరం, పుష్పం, ఫలం, పత్రం, నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ,బ్యాంక్ శీను,రఘు,ఎం కొత్తపల్లి ఆనంద్, గౌరీ తదితర భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిని



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారిణిపైరోజా బేగం తనిఖీ చేశారు. సందర్భంగా ఆసుపత్రి లోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఆపై ల్యాబ్, కానుకల గదిని, వార్డును తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు జిల్లా వైద్యాధికారి ని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం రెడ్డిపల్లి రామాపురం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడికి వంటగదిని, హాస్టల్ డీఎంహెచ్వో పరిశీలించారు. విద్యార్థినులతో వారి ఆరోగ్య స్థితిని తెలుసుకోవడం జరిగింది. శనివారం స్కూల్లో నిర్వహిస్తున్న హెచ్ బీ టెస్ట్ స్క్రీనింగ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్, డాక్టర్ దీప్తి, సిహెచ్ ఓ రామాంజులు, ప్రిన్సిపాల్, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, హెచ్‌పిఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలకు సమీపంలో వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

### – బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి కి ఏఐఎస్ఎఫ్ నాయకుల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో బీసీ వసతి గృహాలు .. కళాశాలలకు దూరంగా ఉండడంతో... విద్యార్థులు రోజు రెండు కిలోమీటర్లు నడుచుకొని వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని.... కళాశాలలకు సమీపంలో వసతి గృహాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి కి ఏఐఎస్ఎఫ్ నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు ,జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లోని విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, దోమతెరలు ఇవ్వాలని కోరారు. నగరంలోని అరవింద్ నగర్ , శ్రీనగర్ కాలనీలో బీసీ బాలురు ఇంటర్మీడియట్ డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాల నుండి కళాశాలకు చాలా దూరం ఉండడంతో, విద్యార్థులు కళాశాలకు సమయానికి చేరుకోలేక... తరగతులు వినలేకపోతున్నారని డీడికి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలకు సమీపంలోనే వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, నగర ఉపాధ్యక్షులు సమీర్ ,నగర నాయకులు సాయి, తరుణ్, విద్యార్థులు మహేష్, ప్రసాద్ ,అరవింద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పినా.. అవి నిజాలు కావు

### – గిరిజనుల భూములు ఆక్రమించినట్లు నిరూపిస్తే శిరచ్ఛేదానికి సిద్ధం – ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : బీసీ వర్గానికి చెందిన తాను రాజకీయ ఎదుగుదల ఓర్వలేక తనకు అపకీర్తి తెచ్చేలా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పదిమంది తో పది సార్లు అబద్ధాలు చెప్పించినా అవి నిజాలు కాలేవని, గిరిజనుల భూములు ఆక్రమించినట్లు నిరూపిస్తే ముదిగుబ్బ నడిబొడ్డున శిరచ్ఛేదం చేసుకోవడానికి సిద్ధమని ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండా కు చెందిన గిరిజనుల భూముల 250 ఎకరాలు భూమిని తాను తన కుటుంబ సభ్యు లు పేరిట ఆక్రమించుకొని ఆన్లైన్ లో నమోదు చేసినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఎంపీపీ తెలిపారు. తన కుటుంబానికి ప్రభు త్వం అధికారికంగా 13 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, వారు ఆరోపిస్తున్నట్లు 250 ఎకరాలు తమ కుటుంబం పేరిట ఉన్న నిరూపించాలని గతం లోనూ, ప్రస్తుతం సవాల్ చేస్తున్నానన్నారు. వాటి నిరూపించిన తప్పు ఒప్పుకొని గిరిజనులకి తిరిగి ఇస్తానని గతంలోని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ నేటికీ ఆరోపణలు నిరూపించలేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు, అక్రమాలపై, మంత్రిపై తాను చేస్తున్న ఆరోపణలపై సిట్టింగ్ న్యాయమూర్తి, జిల్లా ఉన్నతాధికారుల, ప్రజా ప్రతినిధుల సమక్షంలో చర్చించ డానికి సిద్ధంగా ఉన్నాను. వీటిపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని కోరారు, ఇరువురిపై వస్తున్న ఆరోపణలపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ఈ విషయాన్ని ఉన్నత న్యాయస్థానానికి, ఉన్నత స్థాయి సంస్థకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అవినీతి అక్రమాలపై ఉన్నత స్థాయి లో దర్యాప్తు నిర్వహించి నిజానిజాలు నెగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి



కదిరి, మేజర్ న్యూస్ : రైతుల పంటలకు రక్ష ణ కల్పించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఆర్గా నిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ, రైతులు తక్కువ ప్రీమియం తో తమ పంటలకు బీమా సౌకర్యం పొంద వచ్చని చెప్పారు. ఈ పథకం కింద ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి పంటకు రూ.200, మొక్క జొన్నకు రూ.165, కందులకు రూ.102, రాగులకు రూ.100, ఆముదాలకు రూ.100 ఎకరాకు ప్రీమి యం గా చెల్లించాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని ఈ నెల 31వ తేది లోగా వినియోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారులు, గ్రామ స్థాయి వ్యవసాయ అధికారులు ఈ పథ కం గురించి రైతులకు అవగాహన కల్పించి, వారు ప్రీమియం చెల్లిం చేలా సాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు తక్కువ ఖర్చుతో తమ పంటలకు రక్షణ పొందే అవకాశాన్ని వదులుకోకూడదని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా రైతులకు భద్రత కలుగుతుందన్నారు. మీకు దగ్గరలోని మీసేవ కేంద్రాలను, రైతు సేవా కేంద్రాలను కానీ, సిఎస్సి సెంటర్స్ సంప్రదించి బీమా ప్రీమియం చెల్లించి చేసుకోవాలని సూచించారు.

## వృద్ధ కౌలు రైతు ఆత్మహత్య



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదెన్న(70) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు ఆదెన్న, నాగమ్మ పూలతోటను కౌలుకు తీసుకొని పూలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారన్నారు. ఆదెన్న టీబీ, షుగర్తో బాధపడుతుండేవాడన్నారు. షుగర్ వల్ల టీబీ నయం కాకపోవడంతో కడుపునొప్పి వచ్చేదన్నారు. కడుపునొప్పి తాళలేక చైతన్య కాలనీ సమీపాన ఖాళీ ప్రదేశంలో పురుగుల మందు సేవించాడ న్నారు. ఈ విషయాన్ని వారి బంధువులకు తెలపడంతో కుటుంబ సభ్యుల ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. చికిత్స పొం దుతూ మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## బహిరంగ ధూమపానానికి జరిమానా

### – సీఐ శివ రాముడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో పొగతాగే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని ముదిగుబ్బ పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. శనివారం స్థానిక బస్టాండ్ సమీపంలో బహిరంగంగా పొగ తాగుతున్న నలుగురిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రయాణికులు, చిన్నారులు, మహిళలు ఆరోగ్య సంరక్షణలో భాగంగా బహిరంగ ప్రదేశాలలో పొగ తాగడానికి ప్రభుత్వం నిషేధించడం జరిగిందని, దీనిని అతిక్రమించిన జరిమానా విధించడం జరుగు తుందని తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్"



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు స్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రం చేసిన ఆయా పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్ర మంలో ఎస్సైలు, సి.ఐ లు, సిబ్బంది పాల్గొని ఆయా పోలీసు స్టేషన్లు, పరిసరాలను శుభ్రం చేశారు. చీపుర్లు చేత పట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి అక్కడి నుండీ తరలించారు. పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. పోలీసు స్టేషన్ల ఆవరణ, పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : పట్టణ సీఐ నగేష్ బాబు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో శనివారం పట్టణ సిఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో సిబ్బం దితో కలసి గ్రామంలో కార్డ్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సీఐ నగేష్ బాబు అనుమానం ఉన్న ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నగేష్ బాబు మాట్లాడుతూ, అక్రమ కర్ణాటక మద్యం విక్రయాలు, మట్కా జూదం, వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ ప్రజలకు వివరించారు.

## భాష్యంలో ఘనంగా ఎస్‌పిఎల్ నియామక వేడుక

హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:– స్థానిక పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఎస్ పి ఎల్ , ఏ ఎస్ పి ఎల్, ల నియామకాలను వేడుకలాగా ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ, హై స్కూల్ లకు వేరువేరుగా విద్యార్థులను నియమించారు, ఇన్వెస్టిట్యూర్ వేడుక అనేది ఒక వ్యక్తికి అధికారిక హోదా లేదా గుర్తింపును అందిస్తుంది విద్యార్థులు ఎస్ పి ఎల్ గా ఏఎస్‌పిఎల్ గా పదవిలోకి ప్రవేశించే సందర్భం విద్యార్థులు తమ నాయకత్వ స్థానాలకు ఎన్నికైన వారిని హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప వారికి బాధ్యతలను తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ సర్వేశ్వరరావు ప్రిన్సిపల్ అశోక్ కుమార్, గంగాధర్, జగదీష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం పర్యటన దృశ్యమాలిక





























తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించిన సీఎం చంద్రబాబు.